## కోరిన కోరికలు తీరాలంటే ఏ మాసంలో ఏ అభిషేకం పరమేశ్వరునికి చేయాలి ?



చైత్రమాసము చెరుకురసంతో, వైశాఖమాసము గంధంతో, జ్యేష్ఠ మాసము ఫలములతో, ఆషాఢమాసము క్షీరముతో, శ్రావణమాసము పంచదారతో, భాద్రపదమాసము ఆవుపాలతో, ఆశ్వయుజ మాసము అన్నముతో, కార్తీక మాసము దీపాలతో (అలంకరణ), మార్గశిర మాసము నెయ్యితో, పుష్యమాసం తేనెతో, మాఘమాసము నీటితో, ఫాల్గుణమాసము పెరుగుతో అభిషేకిస్తే స్వామి సంతృప్తుడై కోరిన కోరికలు తీరుస్తాడు.

వార్త
DIGITAL
Vaartha.com

## Like & Subscribe vaartha Channel in Youtube

## VAARTHA SOCIAL MEDIA

**वार्ता SWATANTRA VAARTHA Hindi Daily**

- WEBSITE :https://hindi.vaartha.com
- INSTAGRAM :vaartha hindi
- FACEBOOK :Vaartha Hindi
- TWITTER :@vaartha_Hindi
- GOOGLENEWS :Vaartha Hindi
- YOUTUBE :Vaartha Digital Hindi

VAARTHA MOBILE APP PLAY STORE

**వార్త VAARTHA Telugu Daily**

- WEBSITE :https://vaartha.com
- INSTAGRAM :vaartha_digital
- FACEBOOK :VaarthaDigital
- TWITTER :@myvaartha
- GOOGLENEWS :Vaartha Telugu
- YOUTUBE :Vaartha Official

VAARTHA MOBILE APP IOS

**AGA PUBLICATIONS LTD.**
396, Lower Tank Bund, Hyderabad - 500 080

## పుష్యమాసం విశిష్టత

పుష్యమాసమును శూన్యమాసం అని కూడా అంటారు. ఈ మాసమంతా నియమంగా సూర్యుని ఆరాధిస్తూ 'ఆదిత్య హృదయం' పారాయణం చేయడం మంచిది. ఈ మాసంలో శరీరాన్ని తైలంతో శుద్ధి చేసుకోవడం చాలా మంచిది. ఇలా చేసుకోకపోతే శరీరం తెల్లటి గీతలుగా ఏర్పడుతుంది.

ప్రతి ఆదివారం ఉదయాన్నే లేచి శుచిగా స్నానం చేసి, క్షీరాన్నం(పాయసాన్నం) మాత్రం వండి సూర్యుదేవునికి సమర్పించాలి. పుష్యమాసంలో సూర్యభగవానుడిని పూజిస్తే సకల సంపదలు చేకూరుతాయని పండితులు అంటున్నారు. ఈ మాసంలోనే బహుళ పంచమి రోజున తిరువాయూర్‌లో త్యాగరాజ ఆరాధన జరుగుతుంది.

## గురుపుష్య యోగం, రవి పుష్య యోగం

గురువారం నాడు పుష్యమీ నక్షత్రం కలిసివస్తే దానిని గురుపుష్య యోగంగా భావిస్తారు. ఆనాడు లక్ష్మీనారాయణులను పూజిస్తే విశేష ధనయోగం లభిస్తుందని చెబుతారు. అన్ని కోరికలూ నెరవేరుతాయి. అమావాస్యతో కలిసివచ్చే సోమవారం శివుని పూజకు, శనివారంతో కలిసివస్తే న(త్ర)యోదశిని శని దోష నివారణకు, మంగళవారంతో కలిసివచ్చే చతుర్థిని వినాయకుని పూజకు, సప్తమి తిథితో కూడిన ఆదివారము భానుసప్తమి ఈ రోజున సూర్యారాధనకు ఎంతో శ్రేష్టమైనవి. ఆ రోజున గురువును పూజించడం, ఆవుకు బెల్లం తినిపించడం ద్వారా గురునరగహ దోషాలు తొలగిపోతాయని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈరోజు దక్షిణామూర్తి, శివుడు, సుబ్రహ్మణ్యేర స్వామి వారి స్తోత్ర పఠనము, ప్రత్యక్షంగా గురువుగారి ద్వారా పొందిన మంత్రములు సాధన చేయుటకు దీక్షగా ప్రారంభించుటకు శ్రేష్టమైనది. గురు పుష్యమి రోజున కొత్త కార్యక్రమాలను ప్రారంభించవచ్చు. విద్య, ఉద్యోగం, గృహ నిర్మాణం, నూతన విలువైన వస్తువులు, ఆభరణములు కొనుగోలుకు మంచిది. పెళ్లి ప్రయత్నాలు, పెళ్లిచూపులు పనికిరావు. ఈ రోజున ప్రారంభించిన ఏ కార్యక్రమం అయినా అంచలంచలుగా ఎదుగుతుందని శాస్త్ర వచనం.

పుష్యమి నక్షత్రంతో కూడిన ఆదివారం రవి పుష్యమిగా భావిస్తాం. ఈ రోజున సూర్య ఆరాధన ఎంతో శ్రేష్టమైనది. ఈరోజు మంత్రానుష్ఠానమునకు, కొత్త కార్యక్రమాలు ప్రారంభించుటకు పోటీ పరీక్షలకు చదువుకొనుట, యోగా, సూర్య నమస్కారాలు చేయుట ప్రారంభించడం, ఏదైనా పుణ్య కార్యక్రమం ప్రారంభించుటకు, టెండర్లకు ఎంతో మంచిది.

### శుభ శకునాలు

తెల్లని పూవులు, నీటితో నిండిన కడవలు, మాంసము, చేపలు, వృద్ధుడు, మేక, ఆవు, గుర్రాలు, ఏనుగు, దేవతలు, మండుతూ వున్న నిప్పు, గరిక, ఆవుపేడ, వేశ్య, బంగారం, వెండి, రత్నాలు, కన్య, ముత్తయిదువ, పేలాలు, ఇద్దరు బ్రాహ్మణులు, వస, ఆవాలు, ఓషధులు, పెసలు, పండ్లు, పాలు, నెయ్యి, పెరుగు, అక్షతలు, తేనె, శంఖం, చెరుకుగడ, మంచిమాటలు వినబడటం, మంచిమాట పలకడం మొదలైనవి శుభ శకునాలు.

## పెళ్లిచూపులు

ద్వాదశి, చవితి, షష్టి, అష్టమి, అమావాస్య తిథులయందు, భరణి, కృత్తిక, ఆరుద్ర, ఆశ్లేష, పుబ్బ, విశాఖ, జ్యేష్ట, పూర్వాషాఢ, పూర్వాభాద్ర నక్షత్రములయందు; సోమ, మంగవారములందు పెళ్లిచూపుల కార్యక్రమం మంచిది కాదు. మిగతా దినములలో శుభ హోరా కాలములో పగటి సమయంలో ఈ కార్యక్రమ నిర్వహణ అమోఘం.

## తిథులు-ఫలితములు

| | | |
|---|---|---|
| పాడ్యమి | : | ఉదయం పనులకు మంచిది కాదు. తిథి అర్ధభాగం తరువాత మంచిది. |
| విదియ | : | ఏ కార్యము తలపెట్టినా శుభకరము. |
| తదియ | : | అన్ని కార్యములందు విజయం, ఆనందం కలిగించును. |
| చవితి | : | మధ్యాహ్నం ఒంటి గంట తరువాత మంచిది. |
| పంచమి | : | శుభమునకు చిహ్నం, లాభం సమకూరును. |
| షష్టి | : | రాత్రి సమయమున మంచిది. |
| సప్తమి | : | అన్ని కార్యములకు మంచిది. |
| అష్టమి | : | మంచిది కాదు |
| నవమి | : | మంచిది కాదు. |
| దశమి | : | అన్ని కార్యములకు మంచిది. |
| ఏకాదశి | : | అన్ని కార్యములకు మంచిది. |
| ద్వాదశి | : | ప్రయాణములకు ఆహారం తిని వెళ్లినచో శుభప్రదం, లాభం కలుగును. |
| త్రయోదశి | : | అన్ని కార్యములందు విజయం కలుగును. |
| చతుర్దశి | : | మంచిది కాదు. |
| పౌర్ణమి | : | అన్ని కార్యములందు విజయము కలుగును. |
| అమావాస్య | : | మంచిది కాదు. |

## జన్మ నక్షత్రములతో చూచుకోవలసినవి

గృహ నిర్మాణ, గృహ ప్రవేశ, పట్టబంధ, రాజ్యాభిషేక వ్యవసాయారంభ, ఉపనయన, అన్నప్రాశనం, భూషణ, ధారణం, వివాహమునకు జన్మనామం చూచుకోవటం ముఖ్యం.

## నామ నక్షత్రముతో చూసుకోవలసినవి

ఊరచ్చుబాటు, గ్రామార్వణము, గృహ పథకమునకు, యుద్ధమునకు, జ్వరమునకు, వ్యవహారమునకు, దూత కార్యము చేయుటకు దానం చేయునప్పుడు మంత్రమునందు, దేవతాపూజలందు, భూమి కొన్నప్పుడు జన్మనామమున్నను పేరు మాత్రమే ప్రధానం. కానీ జన్మనక్షత్రము కాదు.

## జన్మనక్షత్రమందు చేయదతగినవి

నిషేకము, చౌలము, త్యాగము, అన్నప్రాశనము, వ్యవసాయము, ఉపనయనము, అక్షరాభ్యాసము, పట్టాభిషేకము చేయవచ్చు. స్త్రీలకు వివాహం శ్రేష్ఠం కానీ జన్మతార కాదు.

**జన్మ నక్షత్రమందు చేయగూడనివి:** గర్భాదానం, వివాహం, పుంసవనము, సీమంతము, ప్రయాణం, ఔషధ సేవ, క్షౌరం చేయకూడదు.

# ప్రయాణ సంబంధ విషయాలు

## అన్ని దిక్కులకు ఉత్తమ తిథులు

శుక్లపక్షమందు, బహుళ పక్షమందు విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, శుక్ల పక్ష త్రయోదశి మంచివి.

**మంచి నక్షత్రాలు:** అశ్వని, మృగశిర, పుష్యమి, హస్త, అనూరాధ, మూల, ధనిష్ట, శ్రవణం, రేవతి, **మధ్యమ నక్షత్రాలు:** రోహిణి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, శతభిషం. మిగిలిన నక్షత్రాలు ప్రయాణానికి దోషం.

## ప్రయాణ విషయమై తిథి, నక్షత్ర, వారశూలలు కూడనివి

**1. తూర్పుకు:** 1,9 తిథులు: శని, సోమవారాలు: జ్యేష్ఠ, ధనిష్ఠ నక్షత్రాలు, తుల, కుంభ లగ్నాలు పనికిరావు.

**2. ఆగ్నేయం:** 3,11 తిథులు: గురు, శనివారాలు కూడదు: మకర లగ్నం పనికిరాదు.

**3. దక్షిణం:** 5,13 తిథులు: గురువారం; శ్రవణం, అశ్విని నక్షత్రాలు; మీన, వృశ్చిక లగ్నాలు పనికిరావు.

**4. నైరుతి:** 4,12 తిథులు: సోమ, శుక్రవారాలు; కర్కాటక లగ్నం కూడదు.

**5. పడమర:** 6,14 తిథులు: ఆది, శుక్రవారాలు; పుష్యమి, రోహిణి నక్షత్రాలు; ధనస్సు, సింహ లగ్నాలు మంచివి కావు.

**6. వాయవ్యం:** 7,15 తిథులు: ఆది, మంగళవారాలు: మేష లగ్నం పనికిరావు.

**7. ఉత్తరం:** 2, 10 తిథులు: మంగళ, బుధవారాలు: హస్త, పుబ్బ నక్షత్రాలు, వృషభ, కన్యా లగ్నాలు మంచివి కావు.

**8. ఈశాన్యం:** 8 తిథి; బుధవారం: మిథున లగ్నం పనికిరావు.

నవమీ ఆదివారం: ఏకాదశీ సోమవారం, పంచమీ మంగళవారం, తదియా బుధవారం, షష్ఠీ గురువారం, అష్టమీ శుక్రవారం, ద్వాదశీ శనివారం.. ఇవి దగ్ధయోగాలు కనుక ఆ రోజులలో ప్రయాణం చేయకూడదు. కష్టనష్టాలు, చిక్కులు కలుగుతాయి.

## ప్రయాణానికి చుక్కెదురు దోషం

చుక్కెదురు పోకూడదని శాస్త్ర వచనం. శుభ్ర నక్షత్రాన్నే చుక్క అని వాడుకలో పిలుస్తుంటారు. ఈ శుక్ర నక్షత్రం కొన్ని మాసాలు తూర్పు దిక్కుల్లో, మరికొన్ని మాసాలు పశ్చిమ దిశలో ఉంటుంది. పంచాంగాన్ని బట్టి చుక్కగల దిక్కు తెలుసుకొని చుక్క తూర్పు వున్నప్పుడు తూర్పు ఈశాన్య-ఉత్తర-వాయువ్య దిక్కులకు; పశ్చిమ దశలో వున్నప్పుడు పడమర-నైరుతి-దక్షిణ-ఆగ్నేయ దిక్కులకు ప్రయాణమై పోకూడదు. (గమ్యస్థానమున్న దిశయే ప్రధానం). ముఖ్యంగా చుక్కెదురు దోషం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, శిశువులకు, సంవత్సరం లోపల తల్లి శిశువులకు, యాత్రికులకు (తీర్థయాత్ర చేసేవారు) వర్తిస్తుంది. దైనందిన జీవితంలో చేయవలసిన ప్రయాణాలకు ఈ దోషం వర్తించదు. ఒకే గ్రామంలో చుక్కెదురు దోషం ఉండదు. వివాహం నిమిత్తం వెళ్లేవారికి, యోగులకు, జ్ఞానులకు, రోగార్తులకు, ఆకలితో అన్నార్తులై వెళ్లేవారికి, యాచకులకు, దేశంలో ఉపద్రవాలు సంభవించినప్పుడు, రాజ భయపీడితులకు, శత్రు పరాజితులై ప్రాణభీతితో వెళ్లేవారికి, ఈ అభిముఖ శుక్ర దోషం ఉండదు.

భరద్వాజ, అత్రి, అంగీరస కాశ్యప, భృగు, వశిష్ట, గర్గ, గౌతములను ఋషి గోత్రములు గలవారి చుక్కెదురు దోషం లేదు. వివాహం అయిన తరువాత 16 రోజుల లోపల భర్తతో సహా భర్త గృహాన్ని ప్రవేశించటానికి ప్రయాణమయ్యే నూతన వధువుకు, పిత్రు గృహంలోనే రజస్వల అయిన కన్యకు ఈ చుక్కెదురు దోషం లేదని కొన్ని గ్రంథాల వల్ల తెలుస్తోంది.

**నామకరణము:** నామకరణం అంటే బిడ్డకు పేరు పెట్టటం. ఈ కార్యమును పురిటి శుద్ధి అనంతరం బాలసారె రోజున 11-21-29 రోజులలో లేదా 1,3వ నెలలో చేయవలెను. బాలసారె రోజున నామకరణము, గ్రహశాంతులు మొదలైనవి జరిపించటం శుభం. విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులయందు; అశ్విని, రోహిణి, పున, పుష్య, ఉత్తరాత్రయం, హస్త, స్వాతి, అనూ, శ్ర, ధని, శతభిషం నక్షత్రములు, వృషభం, మిథునం, కర్కాటకం, కన్య, తుల, ధనస్సు, మీన లగ్నాలు, అష్టమశుద్ధి, వక్షచ్ఛిద్రము కాని దినములు చూడవలెను.

**బిడ్డను బిల్లు కదుపుటకు:** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, పౌర్ణమి తిథులు; అశ్వి, రోహి; పున, పుష్య, మృగ, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, అనూ, శ్రవ, ధనిష్ట, శత, రేవతి నక్షత్రములు; మేష, వృషభం, కర్కాటకం, తుల, ధనుస్సు, మీన లగ్నాలు: సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి. శిశువు పుట్టిన 3వ మాసంలో ఇంటి నుండి బయలుదేరి మొదట దేవాలయమునకు తీసుకొని వెళ్లి, ఆ పైన మేనమామ ఇంటికి తీసుకొని వెళ్లవలెను.

**శిశువును ఉయ్యాలలో వేయుటకు:** శిశువును జననాదిగా 11వ రోజునగానీ, 21వ రోజునగానీ 29వ రోజునగానీ, 1,3,5 నెలలలో వర్జ్యం, దుర్ముహూర్తం లేకుండా ముహూర్త నిర్ణయం చేసి, శిశువు తల్లిగానీ, పెద్ద ముత్తైదువగానీ శిశువు శిరస్సు తూర్పు దిక్కుగా ఉండునట్లుగా చూసి బిడ్డను ఉయ్యాలలో పరుండబెట్టవలెను, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు; సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్విని, రోహిణి, మృగ, పున, పుష్య, హస్త, చిత్త, అనూ, ఉత్తరాత్రయం, రేవతి నక్షత్రములు; వృష, మిథున, కర్కా, కన్య, తుల, ధను, మీన లగ్నాలు శుభం. అష్టమశుద్ధి తప్పనిసరిగా చూడవలెను.

**శిశువుతో అత్తవారింటికి వెళ్లుటకు:** పైన తెలిపిన వారములు, తిథులు, నక్షత్రములయందు, శిశువుకు, తల్లికి తారాబలం, ఆనందాదియోగం చూసుకొని, 3,5,7,9,11 బేసి నెలలయందు వెళ్లవలెను. వార శూల లేకుండా చూసుకోవాలి. బేసి నెలలలో శూన్య మాసం, మూఢమి వచ్చినా వెళ్లవచ్చు.

## సమస్త కార్యములకు శుభ నక్షత్రములు

అశ్విని-రోహిణి, మృగశిర -పునర్వసు-పుష్యమి-మఘ-ఉత్తర-హస్త-చిత్త-స్వాతి- అనూరాధ-మూల-ఉషా-శ్రవణం-ధనిష్టా- శతబిషం-ఉభా-రేవతి-ఈ నక్షత్రములు శుభములు చేకూర్చునవి.

## జన్మ నక్షత్రములతో చూచు కోవలసినవి

గృహ నిర్మాణ గృహ ప్రవేశ, పట్టబంధ, రాజ్యాభిషేక, వ్యవసాయారంభ, ఉపనయన, అన్నప్రాశనం. భూషణ, ధారణం. వివాహమునకు, జన్మనామము చూచుకోనుట ముఖ్యము.

## నామ నక్షత్రముతో చూచుకోవలసినవి

ఊరచ్చుబాటు, గ్రామార్వణము, గృహ పథకమునకు, యుద్ధమునకు, జ్వరమునకు వ్యవహారమునకు, దూత కార్యము చేయుటకు దానం చేయునప్పుడు మంత్రమునందు, దేవతాపూజలందు, భూమి కొన్నప్పుడు జన్మనామమున్నను పేరు మాత్రమే ప్రధానము కాని జన్మనక్షత్రము కాదు.

**జన్మనక్షత్రమందు చేయుదగినవి:** నిషేకము, చౌలము, త్యాగము, అన్న ప్రాశనము, వ్యవసాయము, ఉపనయనము, అక్షరాభ్యాసము, పట్టాభిషేకము చేయవచ్చును. స్త్రీలకు వివాహం శ్రేష్టం కాని జన్మతార కాదు.

**జన్మ నక్షత్రమందు చేయగూడనవి:** గర్భాదానము, వివాహం, పుంసవనము, సీమంతము, ప్రయాణం, ఔషధ, సేవ, క్షౌరం చేయకూడదు.

## మృత విషయమై దుష్ట తిథి వార నక్షత్రములు

1-4-6-8-12-13-14-30 ఈ తిథుల యందును, ఆది, మంగళ, శుక్రవారముల యందు కృత్తిక, రోహిణి, మృగ, పున, మఘ, ఉప, చిత్త, విశా, ధని, శత, పూభా, ఉభా, రేవతి ఈ నక్షత్రముల యందు మృతి సంభవించిన గృహమునకు దోషము. కేవలం తిథి వల్ల దోషం లేదు. తిథి, వారం వల్ల, స్వల్ప దోషము తిథి నక్షత్రం వల్ల అర్ధ దోషము, వారనక్షత్రము త్రిపాదదోషము. తిథి వార నక్షత్రముల వలన సంపూర్ణదోషము కలుగును. మృగశీర్ష, చిత్త, ద్విపాద నక్షత్రంలు ఈ నక్షత్రములయందు మృతి సంభవించిన 3 మాసములును, కృత్తి, పున, విశా, ఉషా ఇవి త్రిపాది నక్షత్రముల యందు 4 మాసములున్ను, భర, రోహి, మఖ యందును ధని, శత, పూభా, ఉభా, రేవతి యందు 6 మాసములును గృహమును వదలవలయును. ధనిష్టకు 6 మాసాలు, శతతార 3 మాసాలును పూర్వాభాద్రకు 3 పక్షములును ఉత్తరాభాద్రకు 2 పక్షములును రేవతికి 1 పక్షమున్ను వదల వలయును. ఉభా 2 పక్షములును రేవ 1 పక్షం వదల వలయునను కొందరి అభిప్రాయం సరియైనది కాదు.

## పంచకరహితమును చేయుట

**పంచకము :** ప్రతిపదాది తిథులు, భానువారాది వారములు, అశ్విన్యాది నక్షత్రములు, మేషాది లగ్నములను జేర్చి ఆ సంఖ్యను తొమ్మిదితో భాగించగా మిగిలిన సంఖ్య 1 మృత్యు, 2 అగ్ని, 4 రాజ, 6 చోర, 8 రోగపంచకములు అనబడును. ఇవి అశుభములు. చోర రోగములు రాత్రియందును, రోగాగ్నులు పగటియందును, మృత్యువు దివారాత్రములయందును పనికిరావు. అవసరమై ఆచరించవలసి వచ్చినప్పుడు 1-2-4-6-8 పంచకములకు క్రమముగా రత్నములు, చందనము, నిమ్మపండ్లు, దీపము, ధాన్యము దానము చేసిన దోషపరిహారమగును అని కొందరిమతము.

**పంచక రహితము :** ప్రతిపదాది తిథి ఆదివారాది వారము అశ్విన్యాది నక్షత్రము మేషాది లగ్నము యొక్క సంఖ్యలను లెక్కించి తొమ్మిదిచే హరించగా 3, 5, 7, 9 శేషమైన పంచకరహితమగును. 1, 2, 4, 6, 8 సంఖ్యలు రహితము కావు.

## సంకల్పము నందు తిథి ఎట్లా చెప్పవలెను

సూర్యోదయమునకు ఏ తిథియున్న ఆ రోజంతయు సంకల్పమునకు ఆ తిథియే చెప్పవలెను. సూర్యోదయానంతరం వ్యాప్తి కొద్దిగా యున్నను, అధికముగా యున్నను ఆ వ్యాప్తితో నిమిత్తము లేదు. సూర్యోదయమునకు ఒక తిథి యుండి మరుసటి సూర్యోదయములోపల మరోకతిథి గడచినచో మొదటి తిథి (తదుపరి) 'ఉపరి' అని రెండవ తిథిని సంకల్పములో చెప్పవలెను.


వార్త
DIGITAL
Vaartha.com
Like & Subscribe
vaartha Channel in Youtube
VAARTHA SOCIAL MEDIA
वार्ता
SWATANTRA VAARTHA
Hindi Daily
WEBSITE :https://hindi.vaartha.com
INSTAGRAM :vaartha hindi
FACEBOOK :Vaartha Hindi
TWITTER :@vaartha_Hindi
GOOGLENEWS :Vaartha Hindi
YOUTUBE :Vaartha Digital Hindi
VAARTHA MOBILE APP PLAY STORE
వార్త
VAARTHA
Telugu Daily
WEBSITE :https://vaartha.com
INSTAGRAM :vaartha_digital
FACEBOOK :VaarthaDigital
TWITTER :@myvaartha
GOOGLENEWS :Vaartha Telugu
YOUTUBE :Vaartha Official
VAARTHA MOBILE APP IOS
AGA PUBLICATIONS LTD.
396, Lower Tank Bund, Hyderabad - 500 080

# శుభ కార్యక్రమములకు శుభ సమయములు

**వివాహం:** మాఘ, ఫాల్గుణ, వైశాఖ, జ్యేష్ఠ మాసాలు శ్రేష్ఠం. మార్గశిర, కార్తిక మాసాలు మధ్యమం. చైత్ర, ఆషాఢ, శ్రావణ, భాద్రపద, ఆశ్వయుజ మాసాలు అధమం. శుక్ల పక్షంలో విదియ, తదియ, పంచమి, సప్తమి, నవమి, దశమి త్రయోదశి, చతుర్దశి, పౌర్ణిమ తిథులు; బహుళ పక్షంలో పాడ్యమి, విదియ, పంచమి, సప్తమి, నవమి, దశమి తిథులు; ఆది, బుధ, గురు, శుక్ర, శనివారాలు; అశ్విని, రోహిణి, మృగశిర, మఖ, ఉత్తర, హస్త, స్వాతి, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రాలు; మేషం, వృషభం, మిథునం, కర్కాటకం, సింహం, తుల, కన్య, ధనుస్సు, మీన లగ్నాలు మంచివి. సప్తమ(7)వ స్థానంలో ఏ గ్రహం లేకుండా ఉండాలి. మీన రాశిలో సూర్యుడు ఉండగా చైత్ర మాసం వచ్చిన ఆ మాసంలో ముహూర్తం పెట్టరాదు. అష్టశుద్ధి చూసుకోవాలి. కుమార్తె వివాహానంతరం కుమారుని వివాహం చేయవలెను. కుమారునకు ముందు ఉపనయనం చేసి, తర్వాత కుమార్తెకు వివాహం చేయవచ్చు. ఏకోదరులకు ఆరు నెలల లోపు, వివాహం చేయరాదు. కానీ ఫాల్గుణ మాసంలో ఒకరికి, చైత్ర మాసంలో ఒకరికి వివాహం చేయవచ్చు. ఒకే ఇంటికి అన్నదమ్ములకు అక్కచెల్లెళ్లను ఇచ్చి వివాహం చేయరాదు. ఇద్దరు సోదరులకు ఒకే లగ్నంలో ఒకే ఇంట్లో వివాహంగానీ, ఉపనయనంగానీ చేయరాదు. ఒకే లగ్నంలో కుమార్తెకు, కుమారునకు వివాహం చేయరాదు. ఒకే ఇంట్లో(ఒకే ఆవరణలో) మూడు వివాహాలు చేయరాదు.

**పునర్వివాహం:** భార్య పోయినవారు మళ్లీ వివాహం చేసుకోవాలనుకుంటే చనిపోయిన భార్య సంతానం జీవించి వున్న బేసి మాసం, బేసి సంవత్సరంలో; సంతానం లేకపోతే సరి మాసం, సరి సంవత్సరంలో వివాహం చేసుకోవచ్చు.

**నిశ్చయ తాంబూలములకు:** ఉభయ పక్షముల యందు విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, శుక్ల పక్షంలో ఏకాదశి, త్రయోదశి, పౌర్ణమి తిథులయందు; అశ్విని, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, ధనిష్ట, శతభిషం నక్షత్రాల్లో; ఆది, బుధ, గురు, శుక్ర, శనివారాల్లో; లగ్నమునకు 5-9 స్థానములందు పాపగ్రహాలు లేకుండా నిశ్చయ తాంబూలాలు తీసుకోవడం శుభప్రదం.

**పెండ్లికుమారుని, పెండ్లికుమార్తెను చేయుటకు:** మంచి తిథులతో కలిసిన ఆది, బుధ, గురు, శనివారాలు, పునర్వసు, పుష్యమి, అశ్విని, అనూరాధ, హస్త, చిత్త, స్వాతి, శ్రవణం, ధనిష్ట నక్షత్రాలు మంచివి. మంగళవారం పెండ్లికుమారుని, పెండ్లికూతురుని చేయరాదు. పసుపుకొమ్ములు కొట్టరాదు. సోమ, శుక్ర వారాలు మధ్యమం.

**పెండ్లిపీట:** పెండ్లిపీట ఆరు అంగుళాల ఎత్తు, ఎనిమిది అంగుళాల వెడల్పు, ముప్పై ఏడు అంగుళాల పొడవు ఉండేలా చేయించాలి.

**గర్భాదానం:** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు; సోమ, బుధ, గురు, శుక్రవారాలు; రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ట, శతభిషం, ఉత్తరాభాద్ర నక్షత్రాలు; వృషభం, కర్కాటకం, కన్య, తుల, ధనుస్సు, మీన లగ్నాలు, లగ్నశుద్ధి, అష్టమ శుద్ధి ఉండాలి. పంచ పర్వములు, వ్రత దినములు, శ్రాద్ధ దినములు, సంధ్యా సమయం పనికిరావు. గురు, చంద్ర, శుక్రబలాలు ఉండాలి. ఇద్దరిలో ఏ ఒక్కరికి నైధనతార కాకూడదు. వివాహం అయిన 16 రోజుల లోపు ముహూర్తం చూడవలసిన అవసరం లేదు.

**సత్యన్నారాయణ వ్రతము:** సత్యన్నారాయణ వ్రతం చేసుకొన్న రోజు రాత్రి గర్భాదానం చేయరాదు. గర్భాదానం అయిన తర్వాత మరుసటి రోజు సత్యన్నారాయణ వ్రతం చేసుకోవచ్చు.

**నిషేకము:** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు; సోమ, బుధ, గురు, శుక్రవారాలు; అశ్విని, రోహిణి, ఉత్తర, హస్త, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, శతభిషం, ఉత్తరాభాద్ర నక్షత్రాలు; వృషభం, మిథునం, కర్కాటకం, కన్య, తుల, ధనుస్సు, మీన లగ్నాలు, లగ్నశుద్ధి తప్పనిసరి. సంధ్యా, పర్వ, వ్రత, శ్రాద్ధ దినములు, పగటి వేళలు పనికిరావు. వయోవతియైన స్త్రీ రజస్వల కాలస్యంగా ఉంటే భర్తతో కలువుటను నిషేకమంటారు.

**వివాహానికి మృతాశౌచ శంక:** వివాహ విషయంలో తండ్రి మరణిస్తే ఒక సంవత్సరం, తల్లి మరణిస్తే ఆరు మాసాలు, భార్య మరణిస్తే మూడు మాసాలు, పుత్రులుగానీ, సోదరులుగానీ మరణించిన ఒకటిన్నర మాసాలు, ఇతర జ్ఞాతులు మరణించిన ఒక మాసం విడిచిపెట్టి, వినాయక శాన్తి చేసి వివాహం చేసుకోవచ్చు.

**నవ వధూ ప్రవేశం:** వివాహం జరిగిన ఆరవ రోజున మొదలు పదహారు రోజులలోపు గృహ ప్రవేశం చేసేవారు తిథి, వార, నక్షత్రాలను పాటించకుండా గృహ ప్రవేశం చేయవచ్చు. ముహూర్తాలు చూడాల్సిన అవసరం లేదు.

విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు; బుధ, గురు, శుక్ర వారాలు; అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, మఖ, మూల, పునర్వసు, జ్యేష్ఠ, ధనిష్ఠ, రేవతి నక్షత్రాలు; వృషభం, మిథునం, కర్కాటకం, సింహం, వృశ్చికం, ధనుస్సు, కుంభం, మీన లగ్నాలు, ద్వాదశ శుద్ధి తప్పనిసరిగా చూసుకోవాలి.

**గాజులు పెట్టటానికి:** 5వ నెలలోగానీ, 7వ నెలలోగానీ (బేసి నెలలలో) పెట్టాలి.

**పుంసవన, సీమంతములు:** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి, పౌర్ణమి తిథులు; బుధ, గురు, శుక్ర వారాలు; రోహిణి, హస్త, చిత్త, స్వాతి, పుష్య, ఉత్తరాత్రయం, పునర్వసు, అనూరాధ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, రేవతి నక్షత్రాలు; మేష, మిథున, తుల, ధను, కుంభ లగ్నాలు శుభం.

**పుంసవనమునకు:** 3వ మాసం; సీమంతమునకు 4,6,8 మాసాలు మంచివి.

## పితృదేవతలకు తర్పణము

ప్రయాగలో-ముండము(క్షవరము), కాశీలో-దండము (నమస్కారము), గయలో-పిండము(శ్రాద్ధం) అన్నారు కొందరు పెద్దలు. పితృదేవతలకు తర్పణము విడిచి, పిండప్రదానం చేయుటకు బద్దకిస్తున్నారు. మరికొందరు గయలో పిండము పెట్టాం ఇంక పితృకార్యములు చేయవలసిన పనిలేదు అని భావిస్తున్నారు. ఇంకొందరు ప్రతి సంవత్సరము పెట్టే దినములు ఇక పెట్టవలసిన పనిలేదని స్థిరమైన పొరపాటు అభిప్రాయంతో ఉన్నారు. గయలో పిండ ప్రదానము చేయుట మంచిది. జన్మనిచ్చిన వారికి చేయు గొప్ప ఉపకారము అది. అంతటితో ఆ బాధ్యత తీరిపోలేదు.

ఒక సంవత్సరమునకు సీజన్ టికెట్ కొనుక్కున్నంత రిలీఫ్ పొందుట సరికాదు. అది క్షేత్ర ప్రాధాన్యత, అది నిర్వహించి మంచి పని చేసామని భావించాలిగానీ పితృకర్మలు చేస్తే సమస్త కార్యముల నుండి విముక్తి పొందినట్లుగా శ్రమ తగ్గినట్లుగా భావించటం పొరపాటు.

## తెలుగు సంవత్సరాల పేర్లు

1) ప్రభవ 2) విభవ 3) శుక్ల 4) ప్రమోదూత 5) ప్రజోత్పత్తి 6) అంగీరస 7) శ్రీముఖ 8) భావ 9) యువ 10) ధాత 11) ఈశ్వర 12) బహుధాన్య 13) ప్రమాది 14) విక్రమ 15) వృష 16) చిత్రభాను 17) స్వభాను 18) తారణ 19) పార్థివ 20) వ్యయ 21) సర్వజిత్తు 22) సర్వధారి 23) విరోధి 24) వికృతి 25) ఖర 26) నందన 27) విజయ 28) జయ 29) మన్మథ 30) దుర్ముఖి 31) హేవిళంబి 32) విళంబి 33) వికారి 34) శార్వరి 35) ప్లవ 36) శుభకృతు 37) శోభకృతు 38) క్రోధి 39) విశ్వావసు 40) పరాభవ 41) ప్లవంగ 42) కీలక 43) సౌమ్య 44) సాధారణ 45) విరోధికృతు 46) పరీధావి 47) ప్రమాదీచ 48) ఆనంద 49) రాక్షస 50) నల 51) పింగళ 52) కాళయుక్తి 53) సిద్ధార్థి 54) రౌద్రి 55) దుర్మతి 56) దుందుభి 57) రుధిరోద్గారి 58) రక్తాక్షి 59) క్రోధన 60) అక్షయ.

## కార్తికమాస నియమాలు

1. పాడ్యమి: మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము చేయగలరు.
2. విదియ: శివాష్టోత్తర శతనామావళి 12 మార్లు పారాయణ చేయగలరు.
3. తదియ: చంద్రశేఖరాష్టకమ్ 8 మార్లు పారాయణ చేయగలరు.
4. చవితి: గణనాయకాష్టకమ్ 8 మార్లు పారాయణ చేయగలరు.
5. పంచమి : శివపంచాక్షరీ స్తోత్రమ్ 8 మార్లు పారాయణ చేయగలరు.
6. షష్ఠి: సుబ్రహ్మణ్యాష్టకమ్ 8 మార్లు పారాయణ చేయగలరు.
7. సప్తమి: బిల్వాష్టకమ్ 8 మార్లు పారాయణ చేయగలరు.
8. అష్టమి: రుద్రకవచమ్ 11 మార్లు పారాయణ చేయగలరు.
9. నవమి: శివస్తోత్రమ్ 11 మార్లు పారాయణ చేయగలరు.
10. దశమి: విశ్వనాథాష్టకమ్ 8 మార్లు పారాయణ చేయగలరు.
11. ఏకాదశి: ఏకాదశ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము చేయించుకోగలరు.
12. ద్వాదశి: క్షీరాబ్ధి ద్వాదశి వ్రతము ఆచరించవలెను.
13. త్రయోదశి: శనికి తైలాభిషేకము చేయించుకోగలరు.
14. చతుర్దశి: శివాష్టకమ్ 8 మార్లు పారాయణ చేయగలరు.
15. పూర్ణిమ: కేదారేశ్వర వ్రతము ఆచరించవలెను.
16. బ.పాడ్యమి: లింగాష్టకమ్ 8 మార్లు పారాయణ చేయగలరు.
17. విదియ: రుద్రాష్టకమ్ 8 మార్లు పారాయణ చేయగలరు.
18. తదియ: ఉమామహేశ్వరాష్టకమ్ 8 మార్లు పారాయణ చేయగలరు.
19. చవితి: సంకటనాశన గణేశ స్తోత్రమ్ 8 మార్లు పారాయణ చేయగలరు.
20. పంచమి: శివనామావళ్యాష్టకమ్ 8 మార్లు పారాయణ చేయగలరు.
21. షష్ఠి: సుబ్రహ్మణ్యకరావలంబ స్తోత్రమ్ 8 మార్లు పారాయణ చేయగలరు.
22. సప్తమి: శివద్వాదశ నామస్మరణమ్ 12 మార్లు పారాయణ చేయగలరు.
23. అష్టమి: పార్వతీవల్లభ నీలకంఠాష్టకమ్ 8 మార్లు పారాయణ చేయగలరు.
24. నవమి: ఉమామహేశ్వర స్తోత్రమ్: 11 మార్లు పారాయణ చేయగలరు.
25. దశమి: శివమానస పూజా స్తోత్రమ్ 11 మార్లు పారాయణ చేయగలరు.
26. ఏకాదశి: శ్రీ సత్యనారాయణ వ్రతము ఆచరించవలెను.
27. ద్వాదశి: ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రమ్ 8 మార్లు పారాయణ చేయగలరు.
28. త్రయోదశి: శనికి తైలాభిషేకము చేయించగలరు.
29. చతుర్దశి: శివప్రాతఃస్మరణ స్తోత్రమ్: 11 మార్లు పారాయణ చేయగలరు.
30. అమావాస్య: శతరుద్రీయమ్ పారాయణతో అభిషేకము చేయగలరు.

## సూర్యషష్ఠి వ్రతం

భాద్రపద శుక్లపక్షం నాడు వచ్చే షష్ఠిని సూర్యషష్ఠి అంటారు. సంప్రదాయాల ప్రకారం ఈ రోజున సూర్యుడు అస్తమిస్తున్నప్పుడు నది ఒడ్డున ధూపం, దీపం, నైవేద్యాలు సమర్పించండి. గోధుమలు, గోధుమరవ్వతో తయారు చేసిన పదార్థాలు శ్రేష్ఠం. దీర్ఘకాలంగా అనారోగ్యముతో సతమతమవుతున్నవారు ఈ విధంగా చేయండి. సూర్యుడి అనుగ్రహం పొందుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి పంచామృతాలతో అభిషేకం జరిపించండి. మంచి ఫలితాలు కలుగుతాయి.

## షష్ఠిభరణి నక్షత్రం

రాహుకాలంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనం, స్వామి వారికి చేసే అర్చన, పూజ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అష్టకం పఠనం వలన నాగదోషం, రాహు-కుజ గ్రహ దోషం తొలగిపోతుంది.

# గృహ సంబంధమైన శుభాశుభములు

## వ్యవసాయ సంబంధమైన శుభాశుభాలు

**ఏరువాకకు, దుక్కి దున్నుటకు:** అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం; ధనిష్ట, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రాలు. ఆది, మంగళ, గురువారాలు; వృషభ, మిథున, కన్య, ధనస్సు, వృశ్చిక, మీన లగ్నాల్లో వ్యవసాయం, హలకర్మకు మంచిది. మేష లగ్నంలో పశునాశనం, కర్కాటకంలో వర్షం వల్ల నాశనం, సింహంలో విష జంతు భయం; తుల యందు ప్రాణహాని; మకరంలో సస్య నాశనం; కుంభంలో చోర భీతి కలుగుతుంది.

**విత్తనాలు చల్లటానికి:** అశ్విని, హస్త, పుష్యమి, చిత్త, రేవతి, మృగశిర, అనూరాధ, రోహిణి, ఉత్తరాత్రయం, స్వాతి, మూల, మఖ, శ్రవణం, ధనిష్ట, శతభిషం.. ఈ 17 నక్షత్రాలలో విత్తనాలు జల్లితే ఫలిస్తాయి. ఇంకా వన్నెగల విత్తనాలు ఆ రంగుగల గ్రహ వారాల్లో అన్ని విధాలైన విత్తనాలు జల్లితే శుభం చేకూరుతుంది. బుధ, గురు, శుక్రవారాల్లో శుభం. పైన చెప్పిన ఏరువాక లగ్నాల్లో మంచిది. పంట బాగా పండుతుంది.

**వరి ఆకు ఊడ్చుటకు:** అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, ధనిష్ట, రేవతి నక్షత్రాలు, సోమ, బుధ, గురు, శుక్రవారాలు; రిక్తతిథులు; చవితి, నవమి, చతుర్దశి తిథులు మొలకపైరు ఊడ్చుటకు మంచిది.

**కొత్త ధాన్యం పొలం నుండి తేవడానికి:** చిత్త, రేవతి, మృగశిర, అనూరాధ, పుష్యమి, హస్త ఈ ఆరు నక్షత్రాలు; సోమ, గురు, శుక్ర వారాలు మంచిది.

**ధాన్యం దంచటానికి:** మఖ, పుబ్బ, అనూరాధ, జ్యేష్ట, మూల, రేవతి, నక్షత్రాలతో కూడిన సింహలగ్నం మంచిది.

**కొత్త ధాన్యం భుజించటానికి:** అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, మూల, శ్రవణం, ధనిష్ట, శతభిషం, రేవతి నక్షత్రాలు; విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు; మేషం, వృశ్చికం, మీనం లగ్నాల్లో అష్టమ చంద్రుడు లేకుండా శని, గురువారాల్లో మంచిది.

## పశు, మత్స్య పరిశ్రమ సంబంధమైన శుభా శుభాలు

**పశువులను కొత్తగా తేవడానికి:** భరణి, కృత్తిక, ఆరుద్ర, అనూరాధ, మూల, మఖ, స్వాతి, పునర్వసు, చిత్త, మృగశిర.. ఈ పది నక్షత్రాలు; మంగళ, శని, ఆదివారాలు మంచిది.

**పశువులను కట్టటానికి, పశువుల శాల వేయటానికి:** మృగశిర, పూర్వాభాద్ర, మూల, అశ్విని, పుష్యమి, హస్త ఈ ఆరు నక్షత్రాలలో పశువులను నూతనంగా కట్టిన పశువృద్ధి ఉంటుంది.

విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు; సోమ, బుధ, గురు, శుక్రవారాలలో పశువులశాల వేయటం మంచిది.

**రొయ్య విత్తనం(సీడ్) చేప పిల్లలు చెరువులలో వేయటానికి:** అశ్విని, భరణి, రోహిణి, మృగశిర, పునర్వసు, ఆశ్లేష, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, శ్రవణం, రేవతి నక్షత్రాలు; 2, 3, 5, 7, 9, 10, 11, 12, 15 తిథులు మంచివి.

**పొలంలో చేపల చెరువులు తవ్వించడానికి:** రోహిణి, పుష్యమి, మఖ, హస్త, అనూరాధ, పూర్వాషాఢ, శతభిషం, ఉత్తరాత్రయం, రేవతి నక్షత్రాలు; శుభ తిథులు; బుధ, గురు, శుక్ర వారాలు, శుభ మాసాలు మంచివి.

**బంగారు, వెండి పాత్రల్లో తినడానికి:** అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, ఉత్తరాషాఢ, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, శతభిషం, రేవతి నక్షత్రాలు; బుధ, గురు, శుక్ర వారాల్లో అమృతయోగ ఘడియలలో సువర్ణ, రజిత పాత్రల్లో భోజనం చేయడం మంచిది.

**కొత్త వాహనాలకు:** రోహిణి, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, జ్యేష్ట, శ్రవణం, రేవతి, నక్షత్రాలు; సోమ, బుధ, గురు, శుక్రవారాలు; వృషభం, మిథునం, కర్కాటకం, కన్య, తుల, ధనస్సు, మీన లగ్నాల్లో ఉపయోగించాలి. అష్టమ శుద్ధిగల లగ్నం అయివుండాలి. పగటి భాగంలో ముహూర్తం నిర్ణయించాలి. రాత్రియందు కూడదు.

**గ్యాస్ స్టౌ, ఫ్రిజ్, మిక్సీ, గ్రైండర్ వాడుటకు:** మంగళ, బుధ, గురు, శుక్రవారాలు; విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు; వర్జ్యం, దుర్ముహూర్తం లేకుండా కుజహోరలో వాడితే చాలా వరకు రిపేర్లు రావు.

**ఇండ్ల స్థలాలు కొనటానికి/అమ్మటానికి:** 1, 2, 3, 5, 7, 10, 11 తిథులు; మృగ, ఆశ్లేష, మఖ, పూర్వాత్రయం, విశాఖ, అనూరాధ, మూల, రేవతి తారలు మంచివి. గురు, శుక్రవారాలు కొనటానికి; బుధ, గురువారాలు అమ్మటానికి మంచివి.

## ఉల్లి చేసే మేలు తల్లి కూడా చెయ్యదు... అయినా ఎందుకు పూజలలో నిషిద్ధం

నిజమే, ఉల్లిచేసే మేలు తల్లికూడా చెయ్యదంటారు. తపస్సు అనగా దైవకార్యాలు, పూజలు, వ్రతాలు చేసేటప్పుడు ఉల్లి వద్దనటంతో అర్థం. తమోగుణం పెరిగి సాధనకు ఏకాగ్రత కుదురదు. అందుకే ఉల్లి నిషేధం.

## శ్రాద్ధమందు భోజనం చేసే భోక్తలు ఎందుకు మాట్లాడరు ?

శ్రాద్ధమందు భోజన సమయమున భోక్తలకి భోజనం వడ్డించి ఆ తరువాత వారు తింటున్నప్పుడు భోజనము బాగుందా ? అని అడిగినా భోక్తలు మాట్లాడరు. భోజనం వేడిగా ఉన్నంతవరకూ, భోక్తలు మౌనంగా భుజించినంత వరకూ పితృదేవతలు భుజిస్తారు. మౌనభంగమైతే స్వీకరించరు. భోక్తల దక్షిణముఖంగా కూర్చొని భుజిస్తే ఆ భోజనాన్ని రాక్షసులు స్వీకరిస్తారు. కావున వడ్డించేటప్పుడు ఈ విషయాన్ని గుర్తుంచుకోండి.

## లలితా సహస్రనామం ఏ రోజు చదివితే ఎంత ఫలితం వస్తుంది

ప్రతిరోజు లలితా సహస్రనామం చదవటం వలన మహాఫలితం వస్తుంది. అలా చదవటం వీలుకాని వారు ప్రతిశుక్రవారం లలితా స్తోత్రం రెట్లు ఎక్కువగా ఉంటుంది. అలాగే కుటుంబసభ్యుల జన్మ నక్షత్ర సమయాల్లో చదివితే కుటుంబశాంతి. పౌర్ణమి నాడు చంద్రుని చూస్తూ చదవటం వల్ల సాక్ష్యాత్తు లలితాదేవి ఎదురుగానే పఠించినట్టే. లలితాదేవికి కలువలూ, మారేడు దళాలు, తులసీదళాలూ, మల్లెపూవులూ ఎంతో ఇష్టం. అలాగే నైవేద్యంగా పాయసమూ, పులగమూ, చిత్రాన్నమూ, దానిమ్మ, బూడిద గుమ్మడికాయా ప్రీతి. దక్షిణావృత శంఖము మొదలైనవన్నీ ప్రీతికరములు.

## దేవాలయాల్లో రావిచెట్టు - వేపచెట్టు ఎందుకు ఉంటాయి

వృక్షో రక్షతి రక్షితి: రావిచెట్టుకి అశ్వస్థ వృక్షమనీ, బోధివృక్షమనీ పేర్లున్నాయి. దాదాపుగా దేవాలయాల్లో రావి చెట్టు లేదా వేపచెట్టు ఉంటాయి. ఎక్కువచోట్ల రావి, వేప కలిసి వుంటాయి. రావి చెట్టును పురుషునిగానూ, వేపచెట్టుని స్త్రీగానూ భావించి పూజించటం ఎక్కువ. రావిని విష్ణు స్వరూపంగానూ, వేపను లక్ష్మీ స్వరూపంగానూ భావించి ప్రదక్షిణలు చేస్తుంటారు. ఈ జంట వృక్షాలను పూజిస్తే దాంపత్య దోష నివారణ కలిగి సంసారం అన్యోన్యంగా ఉంటుందని హిందువుల నమ్మకం. రావివృక్షం గురించి 'పద్మపురాణం'లో వివరించబడింది.

### గోపీచందనం బొట్టు

గోపీచందనం పచ్చని మన్ను. ఇది శ్రీకృష్ణుని పాదస్పర్శతో పవిత్రమైనది. మధ్వాచార్యుల సంప్రదాయాన్ని పాటించేవారు(మాధ్వులు) గోపీచంద నంతో శంఖ చక్ర ధనుర్బాణాది ముద్రలను వేసుకుంటారు. శ్రీగంధంతో ద్వాదశ పుండ్రాలను దిద్దుకుని, నొసటన గుండ్రంగా అక్షత తీర్చిదిద్ది దానిపైన నిలువుగా అంగారం(మసి) పెట్టుకుంటారు.

### కుంకుమబొట్టు

బొట్టుపెట్టుకునేందుకు పసుపుతో చేసిన కుంకుమ శ్రేష్ఠమైనది. పసుపు మన శరీరంపై అమితమైన ప్రభావాన్ని చూపిస్తుంది. రక్తాన్ని శుభ్రపరచి శరీర కాంతిని ఇనుమడింపచేస్తుంది. కురుపులను, గాయాలను మాన్పుతుంది. కుష్ఠురోగాన్ని కూడా రూపుమాపే శక్తి పసుపుకు ఉంది. కఫాన్ని అరికడుతుంది. కుంకుమను అమ్మవారి ప్రసాదంగా భావించి,

**సర్వమంగళ మాంగల్యే**
**శివే సర్వార్థ సాధికే**
**శరణ్యే త్ర్యంబకే గౌరీ**
**నారాయణీ నమోస్తుతే** అని జగన్మాతను ప్రార్థిస్తూ పెట్టుకుంటే సమస్త మంగళాలు కలుగుతాయి.

### భస్మధారణ

సకల దోష నివారణకు, సర్వపాప సంహరణకు, సంపూర్ణ ఆయురారోగ్యాలకు, సిరిసంపదలకు, కలియుగంలో ఏకైక సులభ మార్గం విభూతిని ధరించటం.(ధరించటం అంటే దేహంలోని ఉన్నతాంగాలకు పూసుకోవడం).

శ్లోకాలు, స్తోత్రాలు, మూలమంత్రాలు చదవలేనివారు, గుడికి వెళ్లలేనివారు ప్రతిరోజూ తమ నుదుటన భస్మం పెట్టుకుంటే సహస్ర నామాలతో స్వామిని పూజించి, నిత్యం ఆలయ దర్శనం చేసుకుంటున్న ఫలితం పొందుతారు. అంతటి శక్తివంతమైనది భస్మం. విభూతి అంటే ధనం, బలం అనే అర్థాలున్నాయి.

కనుక దానిని ధరిస్తే సకల శారీరక, మానసిక రోగాలు తగ్గి, పరిపూర్ణ ఐశ్వర్యం సిద్ధిస్తుంది. పూర్వపు రోజులలో విభూతిని పరమ శాస్త్రోక్తంగా ధరించేవారు గృహస్థులు.



# 2026-2027 లో మేషరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 11 | వ్యయం - 05 | రాజ - 02 | అవ - 04 |

అశ్వని 1, 2, 3, 4 పాదములు, భరణి 1, 2, 3, 4 పాదములు, కృత్తిక 1వ పాదముల యందు జన్మించిన వారు.
"చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, ఆ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మేషరాశికి చెందినవారు.

## 2026-2027 సంవత్సర ఫలితములు

**మేషరాశి వారికి ఈ సంవత్సరం తృతీయం, చతుర్థం, పంచమంలో గురువు, పంచమం, చతుర్ధంలో కేతువు, లాభం, దశమంలో రాహువు, వ్యయంలో శనీశ్వరుడు, గ్రహాల సంచారం గలదు. శని గ్రహ స్థానాన్ని, గురుగ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని తగిన శాంతి క్రతువులు జరిపించండి. సత్ఫలితాలు పొందుతారు. ఈ రాశిలో జన్మించిన వారు మన్యు పాశుపత హోమం జరిపించండి. చేతికి కుబేర కంకణం ధరించండి.** వృత్తి ఉద్యోగ వ్యాపారాలలో మంచి ఫలితాలను అందుకుంటారు. ఎంతో కష్టపడి శ్రమిస్తే గాని మీ ఆశించినటువంటి టార్గెట్స్ ఎక్స్‌టెన్షన్స్ మీరు రీచ్ కాలేరు. కానీ మీ జీవితం చూసిన వారికి పూలబాటలాగా అనిపిస్తుంది. మీరు అక్కర్లేనంత శ్రమ పడుతున్నారు. ఆందోళన పడుతున్నారు అన్న విధంగా ఉంటుంది. వ్యాపారంలో సమస్యలను ఎదురుకొనవలసి వస్తుంది ఎన్నోఅవరోదాలను దాటుకొని వ్యాపారాని నిలబెట్టుకొంటారు. మంచి ప్రణాలికలతో, స్నేహితుల సహాయంతో మంచి మార్పుని సాధిస్తారు వస్తున ఆదాయం సరిపోక కొని వనరుల ఏర్పాటు కోసం కొత్త రుణాలను చేస్తారు. సహోదర సహోదరీ వర్గంతో కొంతకాలం మీకు గిట్టదు. వస్త్రవ్యాపారస్తులకు పెట్టుబడులరూపంలో ధనం వృధాగా ఖర్చు అవుతుంది అన్న భావన కలిగి ఉంటారు. మీ పేరు లేదా మీ జీవిత భాగస్వామి పేరుమీద కొత్త స్థలము లేదా పొలము కొనాలన్న ఆలోచన ముమ్మరం చేస్తారు. ఆధ్యాత్మిక చింతన మరింతగా పెరుగుతుంది. దేవాలయ దర్శనం చేసుకొంటారు. వాణిజ్యపరమైన అంశాలలో ఆసక్తి కనబరుస్తారు. వ్యాపార విస్తరణకోసం కొత్త పరికరాలను కొనుగోలు చేస్తారు. కుటుంబ పరమైనటువంటి అభివృద్ధిని సాధించగలుగుతారు. సంతానానికి సంబంధించి ఏకతాటిపైన మంచి నిర్ణయాలు తీసుకొని వాళ్ల భవిష్యత్తు గురించి మంచి ప్రణాళికలను చేసుకుంటారో తద్వారా శుభ ఫలితాలను మీరు పిల్లలు కలిపి పొందగలుగుతారు. కొన్ని సందర్భాలలో అయిన వాళ్ళు ఇస్తున్న సలహాలు సూచనలు మీకు అంతగా ఇమడకపోవచ్చు అని ముందే తెలుసుకున్నప్పటికీ కూడాను తిరస్కరించలేక కొన్నాళ్లు వాళ్ళు ఇచ్చిన సలహాలు పాటిస్తున్నట్టుగా మెతక వైఖరిని కనబరుస్తారు. గృహ నిర్మాణ సంబంధమైన అంశాలు కాస్తంత చికాకు గురిచేస్తాయి. మీరు అనుకున్న సమయానికి సందర్భానికి ఇల్లు రెడీ కాకపోవడం ఎప్పటికప్పుడు పనులు ఆలస్యంగా జరగటం తీవ్రమైనటువంటి సమస్యలకి కారణమవుతుంది ఆర్థికపరమైనటువంటి భారము మీరు మోయవలసి వస్తుంది.ప్రయాణాలు తాత్కాలిక ప్రయాణాలు తరచూ చేయవలసి వస్తుంది మంచి ఫలితాలను పొందగలుగుతారు. మెడికల్ ఫీల్డ్‌లో ఉన్నవారికి మెడికల్ ఏజెన్సీస్ నడిపే వారికి కాలం అనుకూలంగా ఉంటుంది.

రెన్యూల్స్ సమయంలో కొంతమందితో ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. పునర్ ప్రయత్నాలలో తెలిసిన వాళ్ళ సహాయ సహకారాలు తీసుకొని ప్రయత్నం చేయండి అనుకూలంగా ఉంటుంది. లేదా మీ వాళ్ళ పేరు మీదకు మార్చి ప్రయత్నించగలిగిన సత్ఫలితాలను అందుకోగలుగుతారు. వ్యాపార రీత్యా ఆలోచనలను ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండి వ్యూహాలను వేసుకుంటూ కొత్త కస్టమర్లను క్లయింట్ అను ఆకర్షిస్తాయి. వాణిజ్యపరమైనటువంటి అంశాలను సోషల్ మీడియాను ఎంతగానో ఉపయోగించుకొని వ్యాపార విస్తరణ కోసం ఎదుగుదల కోసం ఆదాయం కోసం శ్రమిస్తారు. కొన్ని కీలకమైనటువంటి సందర్భాలలో స్త్రీలతోటి విభేదాలు ఏర్పడటం గొడవలు రావడం చాలా ఇబ్బందికరంగా మారుతుంది. సరైన సమయాన్ని పట్టుకొని వీళ్ళు ఈ విధంగా మనల్ని బాధిస్తున్నారు. ఇప్పటివరకురానీ సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది అని మీ ఆయన వాళ్ళ దగ్గర మీరు వాపోతారు. చేపట్టిన పనులు కలిసి వస్తాయి.




# ధరలు పోల్చండి!

నగల ధరలు కంపేర్ చేసేటప్పుడు ఈ డిజైన్ అలా ఉంది.. పనితనం ఇలా ఉంది.. అని మార్కెట్‌లో తికమక పెడుతున్నారా? లలితా జ్యువెల్లరిలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్ తీసుకోండి. ఆ నగను మొబైల్‌లో ఫొటో కూడా తీసుకోండి. రెండింటిని పెట్టుకుని నాలుగైదు షోరూంలలో కంపేర్ చేయండి. ఎక్కడ ధర తక్కువగా ఉంటే.. అక్కడే కొనండి!

## లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16

హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2026-2027 లో వృషభరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 05 | వ్యయం - 14 | రాజ - 05 | అవ - 04 |

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి 4 పాదములు, మృగశిర 1, 2 పాదముల యందు పుట్టినవారు మరియు
"ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వు, వె, వో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృషభరాశికి చెందినవారు.

## 2026-2027 సంవత్సర ఫలితములు

**వృషభ రాశి వారికి ఈ సంవత్సరము ద్వితీయం, తృతీయం, చతుర్థంలో గురువు, చతుర్థ, తృతీయంలో కేతువు, దశమం, భాగ్యంలో రాహువు, లాభంలో శనీశ్వరుడు, గ్రహాల సంచారం గలదు. శని గ్రహ స్థానాన్ని, గురుగ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని తగిన శాంతి క్రతువులు జరిపించండి. సత్ఫలితాలు పొందుతారు. ఈ రాశిలో జన్మించిన వారు లక్ష్మీనారాయణ పాశుపత హోమం జరిపించండి. చేతికి శక్తి కంకణం ధరించండి.** నూతన స్వగృహం కొనుగోలు చేయాలన్న ఆలోచనలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగరీత్యా వ్యాపార రీత్యా అనుకూలమైన ఫలితాలు అందుకో గలుగుతారు. స్నేహితుల ద్వారా సన్నిహితుల ద్వారా మంచి ప్రయోజనాలను పొందగలుగుతారు. దూరాన ఉన్న ఆత్మీయుల ద్వారా ఎప్పటికప్పుడు మంచి సమాచారాన్ని గ్రహించుకుంటారు. విదేశాలలో ఉన్న వారితోటి సత్సంబంధాలను ఏర్పరచుకొని ఎప్పటికప్పుడు వాళ్లకు మంచి సలహాలు సూచనలు ఇవ్వటము, వాళ్ల ద్వారా ప్రయోజనాలను పొందటము జరుగుతుంది నూతన వస్తువులు వస్త్రాభరణాలు సువర్ణాభరణాలను ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌ను కొనుగోలు చేస్తారు. మనస్ఫూర్తిని సంతోషాన్ని కలిగి ఉంటారు ఎన్నో రకాల సదుపాయాలను ఏర్పాటు చేసుకున్నాము. మన జీవితంలో మనం ఈ స్థాయికి ఎదుగుతామని ఎవరు ఊహించలేదు దైవ బలం తోడుగా ఉంది. చేసిన కష్టం అక్కరకొచ్చి సుఖంగా ఉన్నాము అన్న ఆలోచనలు ఏర్పడతాయి. కుటుంబంలో కొంతమందిలో మాత్రం ఈ కృతజ్ఞతా భావము సంతోషము కనిపించకపోవచ్చు. ఎంత ఉన్న ఏదో ఒక ఏడుపు ఏమి జరిగినా ఓ సంతోషం అనేది కలగదు. వాళ్ళ జీవితాలలో మీరు మార్పు తీసుకురాలేరని గట్టిగా నిర్ణయించుకొని వీటన్నిటికీ దూరంగా ఉంటారు.

లైసెన్సులు రెన్యువల్సు లీజులు కాంట్రాక్టులు సబ్ కాంట్రాక్టులను దక్కించు కోగలుగుతారు. మీకున్న మంచి పేరు కారణంగా మీరు చేసినటువంటి ప్రయత్నాలలో శుభ ఫలితాలను అందుకోగలుగుతారు. కొన్ని అవసరాల నిమిత్తం స్నేహితులను ఆర్థిక సహాయము కోరుతారు. అవి మీకు లభిస్తాయి. విద్య ఉన్నత విద్య విదేశాలలో విద్యా అభ్యసించడం కోసం చేసే ప్రయత్నాలు కొత్త భాషలపట్ల నేర్చుకోవడం కోసం చేసే ప్రయత్నాలు శుభ ఫలితాలను అందజేస్తాయి. కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌లో మంచి ఫలితాలను అందుకుంటారు. గొప్ప కళాశాలలో సీటుని పొందగలుగుతారు. మీ కోరిక మేరకు మంచి సబ్జెక్ట్‌ని కూడా పొందగలుగుతారు కొన్ని వస్తువులు కొన్ని వనరులు లోటు ఏర్పడవచ్చు. అయినప్పటికీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు కొన్ని విలాసాలకు దూరంగా ఉంటే మంచిదని భావిస్తారు. కొంతకాలం ఉపాధ్యాయులతో సమస్యలు ఏర్పడే అవకాశం ఉంటుంది. అందువలన ఎడిషనల్‌గా ట్యూషన్లు పెట్టించుకుని టైం ఎక్కువ కేటాయించి శ్రద్ధ పెట్టి చదువుకొని ఆ లోటుని భర్తీ చేసుకుంటారు. ఈ నిమిత్తం ధనం ఊహించని స్థాయిలో ఖర్చు అవుతుంది మీరు దాచాలనుకున్న ధనము మంచికే ఖర్చయ్యే విధంగా ఉంటుంది.మీ పనులలో మీ వ్యవహారాలలో మీకు సహాయం చేయడానికి కొంతమంది మక్కువ చూపిస్తారు. వీళ్ళ సహాయం పూర్తిగా పొందటానికి మీ మనసు అంగీకరించదు. కొంతకాలం సరేనని కొంతకాలం ఆపి ఈ విధమైనటువంటి పనులను మీరు చేస్తారు. ఈ కారణంగా వాళ్లంటే మీకు నచ్చదని మీరు వాళ్ళని ఎంకరేజ్ చేయడం లేదని వాళ్ళు బాధపడి మీకు దూరం జరిగిపోయే అవకాశం ఉంటుంది. ఆర్థిక పురోగతిని సాధించగలుగుతారు. ఉద్యోగరీత్యా మంచి స్థిరత్వాన్ని కలిగి ఉంటారు. సమస్యలు ఏర్పడుతున్నప్పటికీ వాటిని అధిగమించే శక్తి సామర్థ్యాలు నైపుణ్యత ఎప్పటికప్పుడు వెలుగు చూస్తాయి. మీరు ప్రతి ఒక్క సమస్యని దాటగలుగుతారు. ప్రస్తుతం ఉన్న లోకం తీరు విధానంతో పోటీ పడగలుగుతారు. ప్రతిదీ డబ్బుతోనే కదా ముడిపడి ఉంది ఉద్యోగం ఉంటే ధనం ఉంటుంది. ఉద్యోగం లేకపోతే ఏమీ ఉండవు ఈ రకమైన స్థితి నుంచి ఇప్పుడు బయటపడ్డాము. కాస్త నిల దొక్కుకోగలుగుతున్నాము అన్న ధైర్యాన్ని మనస్ఫూర్తిని కలిగి ఉంటారు.





# 11 నెలల నగలు పథకం

## FREE & FLEXI

## బంగారం ధర పెరిగినా, తగ్గినా మీకే లాభం

# 100% తరుగు లేదు

## అన్ని బంగారు నగలకు వర్తిస్తుంది

## లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16

హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2026-2027 లో మిధునరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 08 | వ్యయం - 11 | రాజ - 01 | అవ - 07 |

మృగశిర 3, 4 పాదములు, ఆరుద్ర 4 పాదములు, పునర్వసు 1, 2, 3 పాదముల యందు పుట్టినవారు

"కా, కి, కూ, ఘం, జ్ఞ, ఛ్చా, కే, కో, హా" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మిధునరాశికి చెందినవారు

## 2026-2027 సంవత్సర ఫలితములు

**మిధునరాశి వారికి ఈ సంవత్సరం లగ్నం, ద్వితీయం,తృతీయంలో గురువు, తృతీయం, ద్వితీయంలో కేతువు, భాగ్యం,అష్టమంలో రాహువు, దశమంలో శనీశ్వరుడు, గ్రహాల సంచారం గలదు. శని గ్రహ స్థానాన్ని, గురుగ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని తగిన శాంతి క్రతువులు జరిపించండి. సత్ఫలితాలు పొందుతారు. ఈ రాశిలో జన్మించిన వారు సుబ్రహ్మణ్య పాశుపత హోమం జరిపించండి. చేతికి సుబ్రహ్మణ్య కంకణం ధరించండి.** ఈ సంవత్సరంలో ఆదాయంలో మంచి పురోగతిని సాధించగలుగుతారు. పెట్టిన పెట్టుబడులు,వ్యాపారం చేసిన ప్రయత్నాలు సానుకూల పడతాయి. అనుకున్న కార్యక్రమాలు అనుకున్న సమయానికి జరిగి మంచి ఫలితాలను అందుకోగలుగుతారు. గృహ నిర్మాణ సంబంధమైన అంశాలు కలిసి వస్తాయి. ఒకే సమయానికి రెండు మూడు అవసరాలు రావటము ఏది ముందు ఏది వెనక తేల్చుకోలేక ఇబ్బందులకు గురవుతారు. పెద్దల సలహాలు నిపుణులు సలహాలతో ఆలోచన చేసి నిర్ణయం తీసుకోండి. సొంత నిర్ణయాలతో ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. సరైన సమయానికి సరైన సమస్యను ప్రాధాన్యత ఇవ్వక ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. కుటుంబపరమైనటువంటి వ్యవహారాలలో అనుకూలంగా ఉంటుంది. ఇక తీరవు ఈ సమస్యలు ఇంతే అని అనుకున్న సమస్యలు సానుకూలంగా మారతాయి. తద్వారా ప్రయోజనాలను పొందగలుగుతారు. వివాహ ప్రయత్నాలు పునర్వివాహ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. తెలిసిన వాళ్ళ సహాయంతో మంచి సంబంధం దొరుకుతుంది. ఆరోగ్య విషయాలలో జాగ్రత్తల అవసరము కొన్ని అలవాట్ల కారణంగా నిద్రాహారాలు భంగం వాటిల్లటం వలన అనారోగ్య సమస్యలతో కొంతకాలం ఇబ్బంది పడతారు. నడుము నొప్పి కీళ్ల నొప్పులు అలసటతో బాధపడే అవకాశం ఉంది. వాతావరణంలో వచ్చే మార్పుల కారణంగా ఎక్కువ ఒత్తిడి గురవుతారు. కొంతమంది ఇచ్చిన సలహాలు సూచనలు మీరు పని చేసేటప్పుడు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారు. తద్వారా ఎడిషనల్ బెనిఫిట్స్‌ని పొందగలుగుతారు. నాటు వైద్యము ఆకర్షిస్తుంది కొత్త పెట్టుబడులకు సంబంధించిన అంశాలు చేసే ప్రయత్నాలలో మాత్రం ఆటంకాలు ఏర్పడుతూ ఉంటాయి. దాచాలనుకున్న ధనం దాచాలనుకున్న సమయానికి దాచలేరు చేయి దాటిపోతుంది. మళ్లీ ఎప్పుడు గానీ మళ్ళీ ఆ అవకాశం తిరిగి రాదు.

రుణాలకు సంబంధించిన అంశాలతో కాస్తంత చికాకు పడతారు రుణం తీసుకొని ఎంతవరకు ఇంట్లో వాళు ్ళ వేధించడము రుణం తీసుకున్న తర్వాత ఇంత రుణం నువ్వు ఎలా తీరుస్తావు నీకు చేతకాదేమో నువ్వు ఇంకాస్త పని చెయ్యి అని గొడ్డుని హింసిచ్చినట్టుగా మాటలతో హింసిస్తుంటారు. కొన్ని వనరులను ఏర్పాటు చేయడమే మీ ప్రాథమిక తప్పుగా మీరు భావిస్తారు. శక్తికి మించి పనులను చేయకూడదు రుణాలను తీసుకోకూడదు అన్న గుణపాటాన్ని నేర్చుకుంటారు. వ్యవసాయదారులకు కాలం అనుకూలంగా ఉంటుంది.తోటలు, పండ్లు, పూల తోటలు కలిసి వస్తాయి. అధిక దిగుబడిని పొందగలుగుతారు మంచి ధరకు అమ్ముకోగలుగుతారు. ప్రభుత్వ పరమైన అంశాలలో కూడా మీకు వెసులుబాటు లభిస్తుంది. అనుకున్న సమయానికి అనుకున్న వాళ్లు మీకు అండగా నిలబడి ప్రయోజనాలను అందిస్తారు. పూల వ్యాపారస్తులకు పండ్లు కూరగాయలు ఆదాయం బాగుంటుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు క్రయవిక్రయాల్లో మంచి లాభాలను పొందగలుగుతారు. కాంట్రాక్టులకు సబ్ కాంట్రాక్టర్లకు కాలం కలిసి వస్తుంది మీరు చేసినటువంటి కొన్ని ప్రాజెక్టులకు మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి తద్వారా మీకు గుర్తింపు లభిస్తుంది. వీటిని ఉపయోగించుకొని మరికొన్ని ప్రాజెక్టులను సంపాదించాలన్న ఆలోచనలు కల నెరవేరుతుంది. ఒకానొక సందర్భంలో కొన్ని పనులను ప్రారంభించడానికి మీరు ఎంతో అవస్థ పడతారు, సతమతమవుతారు. కానీ ప్రారంభం జరిగిన తర్వాత మాత్రం వచ్చిన ఇబ్బందులు ఏవి ఉండవు. ఏ పనైనా ద్వితీయ ప్రయత్నంలో సజావుగా సాగుతుంది. చిన్న ప్రయాణాలు తాత్కాలిక ప్రయాణాలు పుణ్యక్షేత్రాల సందర్శనం కోసం చేసే ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. కొంతమంది మీ పని విధానం చూసి మీ దగ్గర పనితీరు నేర్చుకోవాలని ప్రయత్నిస్తారు. దీని ద్వారా మీకు పరోక్షంగా నష్టం వాటిల్లి అవకాశం ఉంటుంది. జాగ్రత్తగా ఉండండి. విద్యాదానం అన్నిటికన్నా శ్రేష్ఠమైనది మనకు వచ్చిన విద్య పంచుకోవడంలో తప్పేమీ లేదు. కానీ తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టేవాళ్లు గురు ద్రోహం చేసే వాళ్ళు కూడా ఉంటారు. వీళ్ళకి ఎంత విద్య ధార పోయాలో అది తెలుసుకొని మెలగగలిగితే అన్ని విధాలా మంచిది.





# నగల బుకింగ్ పథకం

## ఖర్చు లేకుండా,

పాత నగల అదే బరువుకు కొత్త నగ!

## 100% తరుగు లేదు

5 to 11 month scheme

## లలితా జ్యూవెల్లరి మార్ట్ లిమిటెడ్

విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16

హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2026-2027 లో కర్కాటకరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 2 | వ్యయం - 11 | రాజ - 04 | అవ - 07 |

పునర్వసు 4వ పాదము, పుష్యమి 1, 2, 3, 4 పాదములు, ఆశ్లేష 1, 2, 3, 4 పాదముల యందు పుట్టిన వారు "హీ, హూ, హే, హో, డా, డీ, డూ, డే, డో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కర్కాటకరాశికి చెందినవారు.

## 2026-2027 సంవత్సర ఫలితములు

కర్కాటక రాశివారికి **ఈ సంవత్సరం వ్యయం, లగ్నం, ద్వితీయంలో గురువు, ద్వితీయం, లగ్నంలో కేతువు, అష్టమం, సప్తమంలో రాహువు, భాగ్యంలో శనీశ్వరుడు, గ్రహాల సంచారం గలదు. శని గ్రహ స్థానాన్ని, గురుగ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని తగిన శాంతి క్రతువులు జరిపించండి. సత్ఫలితాలు పొందుతారు. ఈ రాశిలో జన్మించిన వారు లక్ష్మి కుబేర హోమం జరిపించండి. మెడలో కౌముది ధరించండి.** నూతన ఉద్యోగ ప్రయత్నాలు కలిసి వస్తాయి. ప్రభుత్వ సంబంధమైన ఉద్యోగ ప్రయత్నాలలో ఫలితాలు లభిస్తాయి. సంతాన విషయంలో అసంతృప్తి ఏర్పడవచ్చు. చాలా విషయాల్లో నిర్ణయాలు మీ ప్రమేయం లేకుండా జరిగిపోతున్నట్లు అనిపిస్తుంది. కార్యాలయంలో కుట్రలు కుతంత్రాలు మరింతగా పెరిగిపోతాయి. అసత్య ప్రచారాలు వేగ లేని ఆరోపణలు మితిమీరి నడుస్తాయి. మనోవేదన కలిగి పదవికి రాజీనామా లేక పదవి తిరస్కరణ చేసే అవకాశం ఉంది. మీ పేరు లేదా మీ వాళ్ళ పేరు మీద స్థిరాస్తులు కొనుగోలు చేసి లాభపడతారు. విదేశాలలో ఉన్న మీ వారికి మంచి సలహాలు సూచనలు ఇచ్చి కొన్ని ప్రదేశాలలో ప్రాంతాలలో స్థలాలు కొనుగోలు చేయడం ద్వారా భవిష్యత్తులో ప్రయోజనం ఉంటుందని వారి ద్వారా కూడా మీరు కొన్ని స్థలాలు, బీనామీలుగా ఉండే అవకాశం ఏర్పడుతుంది. ప్రకృతి వైద్యం పట్ల ఆకర్షితులవుతారు. దీర్ఘకాలికంగా భావిస్తున్న కొన్ని సమస్యలకు వైద్యం తీసుకోవాలని నిర్ణయించుకుంటారు. చెట్ల పెంపకము నర్సరీ నడిపే వారికి మంచి ఆదాయము పేరు లభిస్తుంది. మీ ద్వారా తీసుకున్న మొక్కలు బాగున్నాయని మంచి ప్రశంసలను పొందగలుగుతారు. ప్రజాధరణ పెరుగుతుంది. దూర ప్రయాణాలు తీర్థయాత్రలు చేయగలుగుతారు. కుటుంబ పరమైన మానసిక సంతోషాన్ని కలిగి ఉంటారు. కొంతమంది వేరే ఊర్లలో ఉండి ఉపాధి రీత్యా ప్రయత్నం చేయడము. వాళ్ళ భద్రత విషయాలలో కూడా మీరు కలగజేసుకొని జాగ్రత్తలు తీసుకుంటారు. అయిన వాళ్ళతో మాట పడాల్సిన స్థితి రావచ్చు. మనోబలం కోల్పోతున్నట్లుగా చాలా సందర్భాలలో అనిపిస్తుంది. పరిస్థితుల్ని ధైర్యంగా ఎదుర్కొనడమే మంచిది. విద్యావకాశాలు కలసివస్తాయి. విదేశాలలో చదువు కోసం గట్టి ప్రయత్నాలు చేయగలుగుతారు. భారతదేశంలో ఉన్నత చదువుల కోసంపై మంచి ప్రయత్నం చేస్తారు. మంచి కళాశాలలో సీటు సంపాదించి ఇంట్లో వాళ్ళు గర్వించే విధంగా మీ ఫలితాలు ఉంటాయి. ఎక్కడక్కడ ఉండి చదువుల రీత్యా ఇబ్బంది పడతారు. పోటీ ప్రపంచంతో పరిగెత్త లేక అలసటకు గురవుతారు. ఏకాగ్రత కోల్పోయే అవకాశం ఉంటుంది. లీజులు లైసెన్స్‌లో టెండర్ల కోసం ప్రయత్నిస్తారు. మీరు పొందినవి మరొకరికి ఇచ్చే అవకాశాలు కూడా ఏర్పడతాయి. ప్రభుత్వ సంబంధమైన ప్రాజెక్టులు పనులకు ప్రయత్నాలు చేస్తారు. సబ్ కాంట్రాక్టులు లాభిస్తాయి. శుభకార్య విషయాలు అనుకూలంగా ఉంటాయి. మంచి సంబంధం కుదిరి వివాహం జరుగుతుంది. ద్వితీయ వివాహం కోసం చేసే ప్రయత్నాల్లో కూడా అనుకూలంగా ఉంటుంది. ఏవో కొన్ని అపోహలు పెట్టుకొని ప్రతి నిమిషం భయపడుతూ భయపడుతూ కొంతమంది ప్రవర్తన మాత్రం చికాకు కలిగిస్తుంది. ధైర్యం చెప్పి అండగా నిలబడి కష్టం వచ్చినా పరవాలేదులే నేనున్నానని చెప్పవలసిన వాళ్లు ఒకసారి కర్మ బాలేక జరిగినటువంటి అన్యాయాన్ని పదేపదే గుర్తుకు చేస్తూ మళ్ళీ అలానే జరుగుతుందేమో నీ బ్రతుకు బాగుపడదేమో పరిస్థితులు ఎలా ఉంటాయోనని ఎప్పటికప్పుడు నెగిటివ్ మాటలు మాట్లాడటం కొన్ని సందర్భాలలో భాగవద్వేగాల గురిచేస్తుంది. ఋణ సదుపాయం లభిస్తుంది. అభివృద్ధి పథంలో శ్రమించి సంపాదన పెంచుకునే ప్రయత్నాలు చేస్తారు. ఉన్నత స్థానాలలో ఉన్న వారి పట్ల మంచి అభిప్రాయం కలిగి ఉంటారు. వాళ్ళ శైలి విధానం మీకు ఎంతగానో నచ్చుతుంది. మీ జీవితంలో వాళ్ళని ఆదర్శవంతంగా తీసుకొని మంచి ప్రయత్నాలు చేయాలనుకుంటారు. జీవిత భాగస్వామి సలహాలు సూచనలు మేరకు కొన్ని కొత్త కార్యక్రమాలను ప్రారంభిస్తారు. మానసిక ఊరట కలిగించే వాతావరణాన్ని ఏర్పాటు చేసుకుంటారు కొంతకాలం భార్యాభర్తలిద్దరికీ అనారోగ్యం రావడం ఒకరికొకరు సహాయంగా ఉండటం ఉన్నదాంట్లో సర్దుకుపోవడం అనేది అలవాటు చేసుకుంటారు. ఆరోగ్యం కుదుటబడ్డ తర్వాత మళ్లీ శక్తివంచనలు లేకుండా శ్రమించి ధనాన్ని కూడా పెట్టే ప్రయత్నాలు చేస్తారు. రియల్ ఎస్టేట్ వ్యాపారాలలో ఉన్న వారికి కాలం అనుకూలంగా ఉంటుంది.

Lalithaa®©

లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

ఆకర్షించే సంప్రదాయ మరియు అధునాతన వెండి వస్తువులను

మార్కెట్‌లోనే అతి తక్కువ ధరలో అందిస్తున్నాం!

99%

వెండి వస్తువులకు తరుగు లేదు!



లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16

హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2026-2027 లో సింహరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 05 | వ్యయం - 05 | రాజ - 07 | అవ - 07 |

మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు, ఉత్తర 1వ పాదముల యందు పుట్టిన వారు
"మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు సింహరాశికి చెందినవారు.

## 2026-2027 సంవత్సర ఫలితములు

సింహరాశి వారికి **ఈ సంవత్సరం లాభం, వ్యయం, లగ్నంలో గురువు, లగ్నం, వ్యయంలో కేతువు, సప్తమం షష్టమలో రాహువు, అష్టమంలో శనీశ్వరుడు, గ్రహాల సంచారం గలదు. శని గ్రహ స్థానాన్ని, గురుగ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని తగిన శాంతి క్రతువులు జరిపించండి. సత్ఫలితాలు పొందుతారు. ఈ రాశిలో జన్మించిన వారు అఘోర పాశుపత హోమం జరిపించండి. మెడలో కాలభైరవ రూపు ధరించండి.** కొత్త కార్యక్రమాలు మంచి ఉత్సాహంతో ప్రారంభిస్తారు. మంచి విజయాలను సాధించగలుగుతారు. ఎంతగానో శ్రమించి కార్యక్రమాలను ఘనవిజయం చేస్తారు. కొంతమంది చెప్పే అబద్ధాలు కారణంగా ఎంతగానో మనసు కష్టం పెట్టుకుంటారు. చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన అనారోగ్య సమస్యలు కలగవచ్చు. దూర ప్రాంతాల్లో ఉన్న వారి చేత మీకు కావాల్సిన పనులను చేయించుకోగలుగుతారు. ఇది మీకు ఉపయోగపడే అంశంగా మారుతుంది. ప్రత్యక్షంగా మీరు లేనప్పటికీ మీకు సహకరించి అండదండలు అందించేవారు. మీకు పని చేసి పెట్టే వారి వలన పరోక్షంగా లాభపడగలుగుతారు. స్నేహ సంబంధం వలన మంచి విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నత స్థానానికి చేరుకునే అవకాశాలు ఏర్పడతాయి. ఉన్నత స్థానాలలో ఉన్న వారికి వృత్తి నిర్వహణ కత్తి మీద సాముగా మారుతుంది. ఎంతో కష్టపడి మీరు పనులు చేయడం పై అధికారుల ఒత్తిడి కారణంగా అవి పక్కకు పడేటము మళ్లీ పనులలో పురోగతి లేదని వెంబడించడం ఇదే కాలక్షేపంగా కొంతమందికి మారుతుంది. సంతానానికి సంబంధించిన విషయాలలో నిదానంగా పురోగతి ఏర్పడుతుంది. మీరు ఊహించిన స్థాయికి మాత్రం వాళ్ళ అభివృద్ధి చేరకపోవచ్చు. ఇది కొంత కాలం ఇబ్బంది పెట్టే అవకాశం ఉంటుంది. క్రీడారంగంలో ప్రావీణ్యత సంపాదించడం కోసం కొంతకాలం చదువులను పక్కనపెట్టి అన్ని విధాలుగా గట్టి ప్రయత్నం చేస్తారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల ప్రోత్సాహం కూడా లభిస్తుంది. కళా సాంస్కృతిక రంగాల్లో ఉన్నవారికి మంచి అవకాశాలు లభిస్తాయి. పారితోషికం మాత్రం అంతంత మాత్రమే ఉంటుంది. మీరు ఎంతో కష్టపడి శ్రమించి సాధించిన ఒక విజయం పరులకు చెందటం మిమ్మల్ని కించపరిచే విధంగా ఉండటం ఎంతో బాధకి గురిచేస్తుంది. కొంతమంది మీ పట్ల మంచి అభిప్రాయాన్ని కలిగి ఉంటారు. వారితో స్నేహాన్ని మరింత బలపరుచుకోవడానికి ఎంతగానో ఆకాంక్షిస్తారు. కొన్ని మంచి నిర్ణయాలను తీసుకోగలుగుతారు. ఆరోగ్య విషయాలలో తగు జాగ్రత్తలు అవసరం ఆహార పానీయాలలో దొర్లే నిర్లక్ష్యం అశ్రద్ధ అనారోగ్యానికి కారణమవుతుంది. భార్యాభర్తల అన్యోన్యత మీద ఎక్కువ మందికి ఏడుపులు ఉంటాయి. మీరు మీ సఖ్యత విషయాలలో జాగ్రత్తలు వహించండి. అపోహల బారిన పడి బాగున్న కాపురాన్ని పాడు చేసుకోవద్దు పొదుపు పథకాలలో చిన్న మొత్తాలుగా ధనాన్ని కూడబెడతారు.

అవి ఒక కార్యక్రమానికి ఉపయోగపడాలని మీరు తలుస్తారు. ఒకానొక సంతోషకరమైన వాతావరణంలో మీరంటే పడ నటువంటి వ్యక్తులు వాళ్ళకి మీ మీద ఎంత కోపం ద్వేషము ఉన్నాయో బయటకి ప్రకటిత మవుతాయి. అవి విని చూసి మీరు ఎంతో ఆశ్చర్యపోతారు నేను ఎప్పుడు వాళ్ళకి కీడు తలపెట్టలేదు అన్యాయం చేయలేదు బాధ పెట్టలేదు. కానీ వాళ్ళకి నా మీద ఇంత ద్వేషం ఎందుకు అని మీరు వాపోతారు. రోజువారి ఖర్చులు, నెలవారి ఖర్చులు పెరుగుతూ ఉంటాయి జీతం మాత్రం పెరగక పోవడం వల్ల నిరుత్సాహ పడతారు. సెకండ్ ఇన్‌కమ్ కోసం చేసే ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. ఏదైన అధునాతన సాంకేతిక అంశాల పట్ల ఆకర్షితులవుతారు. కొన్ని విషయాలను సొంతంగా నేర్చుకోవాలన్న ఆలోచనలు ఏర్పడతాయి. షార్ట్ టర్మ్ కోర్సులను తీసుకుంటారు. వ్యక్తిగత అభివృద్ధి రీత్యా అవి మీకు ఎంతగానో ఉపకరిస్తాయి. దూరప్రాంతాలలో ఉన్న పాత స్నేహితుల ద్వారా కీలకమైన సమాచారాన్ని అందుకుంటారు. స్థలాల విక్రయాలలో మంచి ఆదాయాన్ని పొందగలుగుతారు. ఒకానొక సందర్భంలో కొంతమంది వ్యక్తులు మీ స్థలాల పట్ల చేస్తున్నటువంటి అసత్య ప్రచారాలను మీ స్నేహితుల ద్వారా తిప్పికొట్టగలుగుతారు. ఎంతో ధైర్యాన్ని తిరిగి సంపాదిస్తారు. వివాహ సంబంధమైన విషయాలలో అనుకూల మార్పులు ఏర్పడతాయి. కీలక నిర్ణయాలలో పెద్దవాళ్లు ఒక పట్టాన ఒక మంచి నిర్ణయం తీసుకోలేకపోవడం మీరు ఆశిస్తున్నట్టుగా వాళ్ళు చేయకపోవడం కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా పడడానికి కారణంగా మారుతుంది. ఒకానొక సమయంలో కన్నవాళ్ళు మీకు అండగా నిలబడతారు అని అనుకుంటారు. కానీ వాళ్ళు మీరు ఆశిస్తున్న స్థాయిలో ఉపయోగపడరు.





# మరింత అందంగా మెరిసే స్వచ్ఛమైన వజ్రాభరణాలు !

## ఇండియాలోనే అతి తక్కువ ధరకు అందిస్తున్నాం.

### మా ధరలను పోల్చి చూడండి.

## లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16

హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2026-2027 లో కన్యారాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 08 | వ్యయం - 11 | రాజ - 03 | అవ - 03 |

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు, చిత్త 1,2 పాదముల యందు పుట్టినవారు
"టో, పా, పి, పూ, షం, ణా, ఠా, పే, పో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కన్యారాశికి చెందినవారు.

## 2026-2027 సంవత్సర ఫలితములు

**కన్యారాశి వారికి ఈ సంవత్సరం దశమం, లాభం, వ్యయంలో గురువు, షష్టమం, పంచమంలో రాహువు, సప్తమంలో శనీశ్వరుడు, వ్యయం, లాభంలో కేతువు, గ్రహ సంచారం గలదు. శని గ్రహ స్థానాన్ని, గురుగ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని తగిన శాంతి క్రతువులు జరిపించండి. సత్ఫలితాలు పొందుతారు. ఈ రాశిలో జన్మించిన వారు మహా పాశుపత హోమం జరిపించండి. చేతికి కుబేర కంకణం ధరించండి.** సాహిత్య, వ్యవసాయ, విద్యా, రియల్ ఎస్టేట్స్ రంగాలలో అనుకూలమైన మార్పులు జనాకర్షణ ధనాకర్షణ ఏర్పడుతుంది. స్థిరాస్తులు కొనుగోలు చేసి లాభపడతారు. విద్యావకాశాలు కలసివస్తాయి. సబ్ కాంట్రాక్టులు లాభిస్తాయి. క్రయవిక్రయాల్లో జాగ్రత్త వహించండి. కాంట్రాక్టులు, రావలసిన పెండింగ్ బిల్లులు మీ చేతికి అందుతాయి. 'కాదు' అని మీరనుకున్న పని చివరికి సానుకూలపడటం మీకు ఆశ్చర్యాన్ని కలగజేస్తుంది. విద్యార్థులకు సానుకూల కాలంగా చెప్పవచ్చు. మంచి అవకాశాలు లభిస్తాయి. సుదూర ప్రాంతాలలో విద్యనభ్యసించాలను మీ కోరిక నెరవేరుతుంది. అధికారులతో, ముఖ్యమైన వాళ్ళతో ఆచితూచి మాట్లాడటం, సంబంధ బాంధవ్యాలు అతి జాగ్రత్తగా కొనసాగించాలి. సమస్య వస్తే పారిపోయే తత్వం ఉండదు. ప్రతిఘటన అధికంగా ఉంటుంది. వృత్తి వ్యాపార రహస్యాలు కాపాడుకోవడంలో ప్రత్యక శ్రద్ధ ఉంటుంది. అందరినీ ఐకమత్యంగా ఉంచడానికి గ్రూపు రాజకీయాలు రూపుమాపడానికి అధికంగా కృషి చేస్తారు. వ్యక్తిగత కుటుంబ విషయాల్లో ఇతరుల మితిమీరిన జోక్యం కాలక్రమేణా ఇబ్బంది కలిగిస్తుంది. జీవితంలో రెండు రకాల వృత్తి ఉద్యోగాల్లో ప్రావీణ్యత ఉంటుంది. ప్రధానంగా ఆశ పెట్టుకున్న విద్య కన్నా మధ్యలో నేర్చుకున్నవే జీవితానికి ఉపయోగపడతాయి, అయినవాళ్లు సన్నిహితుల వలననే ఇబ్బందులు కలుగుతాయి. వాహన సౌఖ్యం కలుగుతుంది. విదేశాలకు వెళ్ళే అవకాశాలు కలిసివస్తాయి. ప్రతిష్ఠ, పేరు పెంచుకోగలుగుతారు. అనేక అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి సోమరితనం, అలవాట్లులో మార్పులు రావడం అవసరం. సంతాన పురోగతి బాగుంటుంది. స్త్రీ సంతానం అయితే మరిన్ని విజయాలు సాధిస్తారు. వ్యాపారానికి-పరపతికి పలుకుబడికి అవినాభావ సంబంధం ఏర్పడుతుంది. గొప్ప అవార్డును అందుకుంటారు. వైవాహిక సంబంధిత విషయాల్లో అనిశ్చిత స్థితి తొలగిపోతుంది. విశేషించి స్త్రీలకు సంబంధించిన అంశాలు పరిష్కారమవుతాయి. స్థాయి లేని వ్యక్తులకు చేరదీసి ఆదరిస్తారు. అందులోని మర్మం మీకు తప్ప మరెవరికీ తెలియదు. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఉన్న ఆస్థుల విలువ రెట్టింపును దాటిపోతుంది. అధునాతన సాంకేతిక విద్యను అభ్యసించాలన్న కోరిక నెరవేరుతుంది. డిస్టెన్స్ ఎడ్యుకేషన్ షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా నేర్చుకునే సైబర్ సెక్యూరిటీ కొత్త అంశాలలో మంచి పట్టు సాధించడానికి ఎంతగానో కృషి చేస్తారు పగలు ఉద్యోగం చేసుకుంటూనే రాత్రివేళ టైం కేటాయించుకొని చదువుతారు. కుటుంబానికి అంత ప్రాముఖ్యత ఉండకపోవచ్చు పరోక్షంగా వాళ్ల కోసమే నేను ఇంత కష్టపడుతున్నాను అన్న ఆలోచనలే ఉంటాయి. వివాహ సంబంధమైన విషయాలు శుభకార్యాలు అనుకూలంగానే ఉంటాయి బంధువుల్లో ఒక వ్యక్తి కారణంగా క్రితం సంబంధం చేజారింది వాళ్ళ అసత్య ప్రచారాల వలన అలా జరిగిందని మరొకరి ద్వారా తెలుసుకుంటారు. ఏది ఏమైనా ఇప్పుడు చేయగలిగింది ఏమీ లేదు జరగబోయే విషయాల గురించి చర్చించి మంచి నిర్ణయాలను చేయగలుగుతారు. విదేశాలకు వెళ్లాలనుకుంటున్న మీవారిని ప్రోత్సహిస్తారు. ధన సహాయం మాట సహాయంతో ఉత్తేజ పరుస్తారు. ప్రయత్నాలు విడవకుండా చేయమని ఎంతగానో ప్రోత్సహిస్తారు. విశ్వాసం చూపిస్తారనుకొని కొంతమందిని గుడ్డిగా నమ్మి మోసపోతారు. ఎంతోమంది మధ్యలో మీకు మంచి చెప్పినప్పటికీ మీరే మూర్ఖంగా అతిగా వాళ్ళ నమ్మారని తెలుసుకుంటారు. చేయగలిగింది ఏమీ లేదని బాధపడతారు. గత కొంతకాలంగా కొంతమంది వేధింపులు మిమ్మల్ని బాధ పెట్టడం మీరు సహించలేక పెద్దల్ని పంచాయతీ పోలీస్‌స్టేషన్ లేక కోర్టుని ఆశ్రయించే మార్పులు ఏర్పడతాయి. ప్రభుత్వం అధికారులకు మానసిక ఒత్తిడి మరింతగా పెరుగుతుంది. చెయ్యాలనుకున్న మంచి పనులు సజావుగా చేయడానికి అందరూ సహకరించక దుర్బుద్ధితో వ్యవహరించడం మీరు భరించలేని అంశంగా మారి మనకు వచ్చే లాభం వస్తుండగా ఇంకా ప్రయోజనాల కోసం పీడించడం అవసరమా అన్న మీ మాట అందరూ పెడచెవిన పెడతారు. కొన్ని విషయాలను చూసి తట్టుకోలేక మీరే రహస్యంగా కొంతమందితో ఫిర్యాదు చేయించి కొంతమందిని పట్టించడం సస్పెండ్ చేయించడం చేస్తారు.





# డబ్బులెవరికీ ఊరికే రావు!

**అధిక V.A.కు ఇక స్వస్తి పలకండి!**

## లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16

హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2026-2027 లో తులారాశి ఫలితములు

| ఆదాయం - 05 | వ్యయం - 14 | రాజ - 06 | అవ - 03 |
|---|---|---|---|

చిత్త 3,4 పాదములు, స్వాతి 1,2,3,4 పాదములు, విశాఖ 1,2,3 పాదముల యందు పుట్టినవారు
"రా, రి, రూ, రే, రో, త, తి, తూ, తే" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు తులారాశికి చెందినవారు.

## 2026-2027 సంవత్సర ఫలితములు

తులారాశి **ఈ సంవత్సరం భాగ్యం, దశమం, లాభంలో గురువు, పంచమం, చతుర్ధంలో రాహువు, షష్టమంలో శనీశ్వరుడు, లాభం దశమంలో కేతువు, గ్రహ సంచారం గలదు. శని గ్రహ స్థానాన్ని, గురుగ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని తగిన శాంతి క్రతువులు జరిపించండి. సత్ఫలితాలు పొందుతారు. ఈ రాశిలో జన్మించిన వారు వనదుర్గ హెూమం జరిపించండి. చేతికి మహా పాశుపత కంకణం ధరించండి.** గత కొన్ని సంవత్సరాలతో పోల్చుకుంటే ఈ సంవత్సరం ప్రయోజనాలను దక్కించుకుంటారు. చిన్న చిన్న పనులు మూడు వంతులు సజావుగా సాగిపోతాయి. ఏవో కొన్ని విషయాలలో మినహాయింపు. అన్ని విధాల సానుకూల ప్రభావము మార్పులే ఎక్కువగా ఏర్పడతాయి. ఎలక్ట్రానిక్ వ్యాపారాలలో ఉన్న వారికి మంచి అభివృద్ధిని సాధించగలుగుతారు. వ్యాపారంలో పెట్టుబడులు పెట్టాలన్న ఆలోచనలు గట్టిగా ప్రయత్నాలు చేసి క్లయింట్‌ని పెంచుకోవాలన్న ప్రణాళికలు సత్ఫలితాలను అందజేస్తాయి. ఇరుగు పొరుగు వారితో స్వల్పమైనటువంటి మనస్పర్ధలు చికాకులు ఏర్పడే అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాలలో మీ ఓర్పు సహనాన్ని వాళ్లు పరీక్షిస్తున్నట్టుగా భావిస్తారు వివాహ విషయాలు ముడిబడతాయి. శుభకార్యాలు చేయగలుగుతారు. కొన్ని బాధ్యతలను పూర్తి చేయగలుగుతాము లేదు నిలబడగలుగుతాము లేదు అన్న ఆలోచనలు తరచు బాధిస్తుంటాయి. అనవసరపు ఆలోచనలు అవసరంగా భావించి సుదీర్ఘకాలం ఆలోచించి ఎంతో ఒత్తిడికి గురవుతారు. మన స్థాపన చెందుతారు. కొన్ని విషయాలలో మీరు ఎంత పట్టుదలకు వెళ్లిన ఉపయోగం లేదు. జరగవలసిన మంచి ఎప్పుడు చేయి దాటిపోయింది. ఇది ఆలస్యంగా గ్రహిస్తారు. ఇంటికి సంబంధించి కొత్త వస్తువులను పరికరాలను రుణాలలో తీసుకుంటారు. రక్తసంబంధమైన అనారోగ్యాలు, అజీర్తితో అవస్థలు పడే అవకాశం ఉంది. అప్రమత్తంగా ఉండండి. ఎప్పుడో చేయించుకున్న ఒక సర్జరీ కారణం చేత ఇప్పుడు బలహీనతలు సైడ్ ఎఫెక్ట్స్ ఏర్పడతాయి. ఫర్నిచర్ వ్యాపారస్తులకు పర్మిషన్ ఇంటీరియర్ డెకరేషన్ వ్యాపారస్తులకు మంచి ఆదాయాన్ని పొందగలుగుతారు. వ్యాపార విస్తరణ చేయాలన్న ఆలోచనలు కలిగి ఉంటారు. విలువైన వస్తువులు ఆభరణాలు కొనుగోలు చేస్తారు. అత్యంత సన్నిహితులైన వారికి బహుమతిగా ఇస్తారు. ప్రేమ వివాహాల పట్ల ఆకర్షితులవుతారు. కొంత కాలం ఆకర్షణ కానీ వ్యామోహంతో కానీ తీసుకోకూడనటువంటి నిర్ణయాలు తీసుకొని ఆ తర్వాత తప్పు తెలుసుకుని ఎంతగానో బాధపడతారు. ద్వితీయ అవకాశాలు మిమ్మల్ని వరిస్తాయి. కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌లో విజయాన్ని సాధిస్తారు. గవర్నమెంట్ పరీక్షలు ప్రైవేటు ఉద్యోగాలు సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగాలు పొందుతారు. ప్రభుత్వ సంబంధం అయిన వ్యక్తులతో తరచూ గొడవలు ఏర్పడే అవకాశం ఉంటుంది. అప్రమత్తంగా ఉండండి. కాంట్రాక్టులు, రావలసిన పెండింగ్ బిల్లులు మీ చేతికి అందుతాయి. 'కాదు' అని మీరనుకున్న పని చివరికి సానుకూలపడటం మీకు ఆశ్చర్యాన్ని కలగజేస్తుంది. రాబోయే కోర్టు తీర్పులు మీకు అనుకూలంగా వుంటాయి. కుటుంబంలో కొద్దిపాటి కలహాలు ఏర్పడినప్పటికి కుటుంబ వ్యక్తులలో మంచి మార్పు గ్రహిస్తారు. కొన్ని విషయాలలో మొండిగా ప్రవర్తించి, సమయోచితమైన నిర్ణయాలు తీసుకుంటారు. అయినవాళ్ళతో చర్చించేటప్పుడు ముఖ్యమైన విషయాలలో అప్రమత్తంగా ఉండండి. ఆచితూచి మాటలు పొల్లు పోకుండా జాగ్రత్తలు తీసుకుంటేనే మీకు సర్వదా శ్రేయస్కరం లేదా అన్ని మీ తల మీదే వేసి మొత్తం మీదే బాధ్యత అని చేతులు దులుపుకునేవాళ్లు తయారవుతారు. జీవిత భాగస్వామి సలహాలు సూచనలు మేరకు కొన్ని మంచి నిర్ణయాలను చేయగలుగుతారు. వారిచ్చిన సలహాలతో వేసిన ప్రణాళికలు అద్భుతంగా పనిచేస్తాయి. వీటి ద్వారా పరోక్షంగా ధన లాభాన్ని మంచి పేరుని పొందగలుగుతారు. సంతానానికి సంబంధించిన విషయాలలో శుభవార్తను వింటారు. సంతానం కోసం ప్రయత్నం చేసే వారికి మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. వైద్యులను సంప్రదించి తగిన సమయానికి మంచి నిర్ణయం తీసుకోగలరు. అలంకరణ వస్తు సామాగ్రి బ్యూటీ పార్లర్ ఇమిటేషన్ జ్యువలరీ వస్త్ర వ్యాపారస్తులకు మంచి లాభాలను పేరుని పొందగలుగుతారు. కాలక్షేపానికి కావచ్చు వ్యక్తిగత అభివృద్ధికి కావచ్చు కొన్ని నేర్చుకోవాలన్న ఆలోచనలు కలిగి ఉంటారు. తన కాళ్ళ మీద నిలబడాలి ఎవరిమీద ఆధారపడకూడదు అన్న విధంగా మీ ప్రవర్తన ఆలోచనలు మారిపోతాయి. సంపాదించిన ధనంలో కొద్ది భాగాన్ని పిల్లల పేరు మీద భద్రపరచాలని విస్తృత ప్రయత్నం చేస్తారు. ఆఖరి నిమిషాలలో మార్పులు ఏర్పడటం ఆ ధనం ఖర్చు కావడం బాధకి గురిచేస్తుంది.





11 నెలల నగలు పథకం
FREE & FLEXI
బంగారం ధర పెరిగినా, తగ్గినా మీకే లాభం

100% తరుగు లేదు
అన్ని బంగారు నగలకు వర్తిస్తుంది

లలితా జ్యూవెల్లరి మార్ట్ లిమిటెడ్

విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16

హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2026-2027 లో వృశ్చికరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 11 | వ్యయం - 05 | రాజ - 02 | అవ - 06 |

విశాఖ 4వ పాదము, అనూరాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదముల యందు పుట్టినవారు

"తో, నా, నీ, నూ, నే, నో, య, యా, యూ" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు వృశ్చికరాశికి చెందినవారు

## 2026-2027 సంవత్సర ఫలితములు

**వృశ్చికరాశి వారికి ఈ సంవత్సరం అష్టమం, భాగ్యం, దశమంలో గురువు, చతుర్థం, తృతీయంలో రాహువు, పంచమంలో శనీశ్వరుడు, దశమ, భాగ్యంలో కేతువు, గ్రహ సంచారం గలదు. శని గ్రహ స్థానాన్ని, గురుగ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని తగిన శాంతి క్రతువులు జరిపించండి. సత్ఫలితాలు పొందుతారు. ఈ రాశిలో జన్మించిన వారు అంగారక పాశుపత హెూమం జరిపించండి. చేతికి పాశుపత కంకణం ధరించండి.** ఈ రాశి వారు స్నేహితుల ద్వారా సహెూద్యోగుల ద్వారా విలువైన సమాచారాన్ని అందుకోగలుగుతారు. వాళ్ళ సహాయ సహకారాలు మీకు ఎంతగానో ఉపయోగపడతాయి. పరోక్షంగా ఆర్థిక అభివృద్ధికి కారణమవుతుంది. గృహ నిర్మాణం అంశాలు నిదానంగా నెరవేరుతాయి. మీరు అనుకున్న స్థాయిలో అవి వేగంగా పూర్తి కాకపోవచ్చు దీని ద్వారా స్వల్పమైనటువంటి ధన నష్టము కలిగి అవకాశం ఉంటుంది. ఉన్నత స్థానంలో ఉన్న స్నేహితులు అధికారులు మీకు సరైన సమయానికి అక్కడికి రాకపోవచ్చు. వాళ్ళు ఉన్నారని నమ్మి మీరు కొన్ని నిర్ణయాలు తీసుకొని బంగపడే అవకాశం ఉంటుంది. వాళ్ళని నమ్ముకునే కన్నా మిమ్మల్ని మీరు నమ్ముకొని మీ దగ్గర ఉన్న ధనాన్ని నమ్ముకుని ప్రయత్నం చేయగలిగితే అన్ని విధాలా మంచిది. కొంతమంది వ్యక్తుల మీద మీకు వున్న అభిప్రాయము తారుమారవుతుంది. ఎంతో మంచి వ్యక్తి సహకరిస్తారు. మనకి మేలును చేస్తారు అని అనుకున్న వ్యక్తి ఇతరులతో స్నేహభావంగా ఉండి మీకు అన్యాయం చేస్తున్నట్టుగా కొంతకాలానికి తెలిసి వస్తుంది. ఈ కారణం చేత ఎవరిని ఇష్టపడకూడదు ఎవరిని నమ్మకూడదు అన్నట్టుగా మీరు కృంగిపోతారు. ఇంటికి కొన్ని కొత్త పరికరాలను కొనుగోలు చేస్తారు. మానసిక సంతోషాన్ని కలిగి ఉంటారు. అయిన వాళ్ళ రూపంలో శత్రువులు ఉన్నందువలన తల్లి ప్రేమ కొన్నాళ్లు కరువు అవుతుంది. ప్రయాణాలు చిన్న పొన్న ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. వెళ్లిన ప్రతి పనిలోనూ స్వల్పమైన ఆటంకాలు ఏర్పడటం మళ్ళీ పునర్ ప్రయాణాలు కావటము అప్పుడు పనులు పూర్తి కావటం ఈ విధమైన పరిణామాలు ఏర్పడతాయి. కళా సాంస్కృతిక రంగాల్లో ఉన్నవారికి మంచి ప్రజాదరణ పొందగలుగుతారు. గురుస్థానంలో ఉండి మీకు సలహాలు సూచనలు ఇచ్చే వారి ద్వారా మంచి పేరుని ప్రఖ్యాతిని సాధిస్తారు. మీరు తీసుకునే సొంత నిర్ణయాలు కన్నా పెద్దలు ఇచ్చే సలహాలు మేరకు మీరు నడుచుకోగలిగితే బాగుంటుంది. ప్రేమించి పెళ్లి చేసుకోవాలన్న ఆలోచనలు కలిగి ఉంటారు. కొంతకాలం గడిచిన తర్వాత క్రమక్రమంగా ఆలోచనలలో మార్పులు రావటం ప్రవర్తనలలో మార్పులు రావటం ఆశ్చర్యం కలిగించే అంశంగా మారుతుంది పెళ్లి చేసుకుంటామని తిరిగి చివరికి పెళ్లి ఊసు ఎత్తగానే ఏదో నెత్తి మీద పిడుగు పడ్డట్టుగా మారిపోవడం మీకు ఆశ్చర్యాన్ని బాధని కలిగిస్తుంది. జీవిత భాగస్వామి సలహాలు సూచనలు మేరకు కొన్ని మంచి నిర్ణయాలను తీసుకోగలుగుతారు. ఇంటికి సంబంధించిన కొన్ని విషయాలలో ఇబ్బందులు ఏర్పడినప్పటికీ నిదానంగా ఇద్దరు కలిసి తీసుకునే నిర్ణయాల వలన ఇంట్లో ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుంది పరిస్థితులు మీకు అనుకూలంగా మారతాయి. వ్యవసాయ వృత్తిలో ఉన్న వారికి బాగుంటుంది, పంటలు తోటలు అనుకూలంగా ఉంటాయి. పెట్టిన పెట్టుబడులకు తగిన ఆదాయాన్ని పొందగలుగుతారు. క్రీడారంగాన్లో ప్రవేశించాలన్న ఆలోచనలు ఏర్పడతాయి. తమ సంతానము క్రీడల్లో పాల్గొనాలి. ఏదైనా నేర్చుకోవాలి అన్న కోరిక నెరవేరుతుంది. రుణాలకు సంబంధించిన అంశాలలో కాస్తంత ఇబ్బంది పడే అవకాశం కనిపిస్తున్నది. ఒకానొక నెల చెల్లింపులు చెల్లించలేక అవస్థల గురి అయ్యే విధంగా పరిస్థితులు ఉంటాయి. అన్ని వైపుల నుంచి సమస్యలు తరుముకొస్తున్నట్టుగా కనిపిస్తుంది. కొంతమంది పెద్దవాళ్ళకి ఇంట్లో వసతులు సరిగా లేవని ఆరోపించడం అనేది జరుగుతుంది. వాళ్ల కోరే గొంతెమ్మ కోరికలను తీర్చడానికి మీ దగ్గర శక్తిలేదని బాధపడాలో అయిన వాళ్ళు అయ్యుండి పరిస్థితులను అర్థం చేసుకోకుండా కావాలనే జీవితాన్ని అప్రశాంతంగా మారుస్తున్నందుకు బాధపడాలో అర్థం కాదు. స్నేహితులతో కలిసి విందు వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. కొంతమంది వ్యక్తులతో గొడవపడాలన్న ఆలోచనలు మీకు ప్రత్యక్షంగా ఉన్నప్పటికీ వాళ్లకి మాత్రం మీ మీద మంచి అభిప్రాయం ఉంటుంది. కళ సాంస్కృతిక రంగాల్లో ఉన్నవారికి కాలం అనుకూలంగా ఉంటుంది. మంచి ప్రజాదరణ పొందే అవకాశాలు లభిస్తాయి. పారితోషకం మాత్రం మీరు ఊహించిన స్థాయిలో ఉండకపోవచ్చు. సహెూదర సహెూదరీ వర్గంతో అనుకూలమైన మార్పులు ఏర్పడతాయి.




# మీ సంతోషమే
# నా సంతోషం!

కష్టమర్లు చెల్లించే నగదుకు గరిష్ట గ్రాముల బంగారం అందించాలన్నదే నా ఉద్దేశం.
ఎలాంటి దాపరికం లేకుండా.. పారదర్శకంగా విక్రయాలు నిర్వహిస్తున్నాం.
లలితా జ్యువెల్లరిలో మీరు తప్పకుండా ఆదా చేయగలరు!

---

## లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16

హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2026-2027 లో ధనుస్సురాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 14 | వ్యయం - 11 | రాజ - 01 | అవ - 02 |

మూల 1,2,3,4 పాదములు, పూర్వాషాఢ 1,2,3,4 పాదములు, ఉత్తరాషాఢ 1వ పాదముల యందు పుట్టినవారు
"యే, యో, బా, బి, భూ, ధా, ఢ, భే" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు ధనుస్సురాశికి చెందినవారు.

## 2026-2027 సంవత్సర ఫలితములు

**ధనుస్సురాశి వారికి ఈ సంవత్సరం ద్వితీయం, తృతీయలో రాహువు, చతుర్థంలో శనీశ్వరుడు, సప్తమం, అష్టమం, భాగ్యంలో గురువు, భాగ్యం అష్టమంలో కేతువు, గ్రహ సంచారం గలదు. శని గ్రహ స్థానాన్ని, గురుగ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని తగిన శాంతి క్రతువులు జరిపించండి. సత్ఫలితాలు పొందుతారు. ఈ రాశిలో జన్మించిన వారు మహా పాశుపత హోమం జరిపించండి. చేతికి శక్తి కంకణం ధరించండి.** చదువులో రాణించగలుగుతారు. కొంత కాలం చికాకులు పడ్డప్పటికీ కొంతమంది వలన ఏకాగ్రత కోల్పోయినప్పటికీ పరీక్షల సమయంలో మాత్రం మంచి నిర్ణయాలను తీసుకోగలుగుతారు. మంచి ఫలితాలను పొందగలుగుతారు. కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌లో కాలం కలిసి వస్తుంది. హైయర్ ఎడ్యుకేషన్ కోసం తీసుకోని నిర్ణయాలు సత్ఫలితాలను అందిస్తాయి. ఉద్యోగంలో ఒత్తిడి మరింతగా పెరుగుతుంది. కార్యాలయంలో మీరంటే పడనటువంటి వాళ్లే ఎక్కువగా ఉంటారు. ఏదో ఒక కారణంతో పై అధికారుల ముందు మిమ్మల్ని ఇబ్బంది గురిచేయాలని తరచూ చాడీలు చెప్పేవారు ఎక్కువగా ఉంటారు. వీరితో కాస్తంత అప్రమత్తంగా ఉండండి. ప్రత్యక్షమైనటువంటి గొడవ వీళ్ళతో మనకు అవసరం లేదు. వీళ్ళ మాటలు విని మిమ్మల్ని నిందించే అధికారులతోనూ గొడవలు అవసరం లేదు. కొంతకాలం సంయమనంతో నిరీక్షించగలిగితే మంచి మార్పు ఏర్పడుతుంది. సొంత ఇంటి కల కొత్త ఇల్లు కొనుగోలు చేయాలని ఆలోచనలు లేదా ప్లాట్‌కు సంబంధించిన అంశాలు అనుకూలంగా ఉంటాయి. అందరి అండదండలను సహాయాన్ని సరైన సమయానికి పొందగలుగుతారు. అనుకున్నట్టుగా స్థిరాస్తులను ఏర్పాటు చేసుకోగలుగుతారు. మంచి చెడులను పంచుకోవడానికి కష్టం వస్తే బాధ పంచుకోవడానికి ఒక స్నేహితుడు మీ జీవితంలో ఉండటం సంతోషాన్ని కారణమవుతుంది. మానసిక ఊరటని కలిగి ఉంటారు. ఇంటీరియర్ డెకరేషన్ చేసే వారికి, సివిల్ ఇంజనీర్లకి, కాలం కలిసి వస్తుంది. వ్యాపారాలలో మంచి ఫలితాలు ఆదాయాన్ని పొందగలుగుతారు. సంవత్సర ద్వితీయార్థంలో జీవితంలో మంచి మార్పులు ఏర్పడతాయి. సంతాన సంబంధమైన విషయాలలో మంచి ఆలోచనలు చేయగలుగుతారు. వైద్యుల సలహాలు సూచనలు తీసుకుని మంచి శుభవార్త వినగలుగుతారు. చదువుకుంటున్న పిల్లలకు ఆర్థికపరమైనటువంటి సమస్యలు రాకుండా మంచి జాగ్రత్తలు తీసుకోవాలి.

మనం పడ్డ కష్టం మనం పడే బాధ మన జీవితంలో ఉన్న వెలితి పిల్లల జీవితాలలో ఉండకూడదు. వాళ్ళ జీవితం వాళ్ళు సంతోషంగా సుఖంగా గడపాలని మీరు ఎన్నో త్యాగాలు చేసి ధనాన్ని కూడబెడతారు. వస్త్ర వ్యాపారస్తులకు సివిల్ కన్స్ట్రక్షన్ మెటీరియల్ వ్యాపారస్తులకు మంచి ఆదాయాన్ని పొందగలుగుతారు. కొత్త పెట్టుబడులను వనరులను సమకూర్చుకొని మరొక బ్రాంచ్‌ని షాపుని ప్రారంభించాలన్న ఆలోచనలు కలిగి ఉంటారు. ఎన్నో ప్రయత్నాల తర్వాత శుభ ఫలితాలను అందుకుంటారు. ఇంటికి సంబంధించిన రిపేర్లు రెనోవేషణలు పెద్ద సమస్యగా మారతాయి ధనం ఒకందుకు దాచుకోవడము అది ఇంకొక అందుకు వృధాగా ఖర్చు అవ్వటం ఇబ్బందిగా మారుతుంది. చేసేదేమీ లేక రుణాలను తీసుకొని కొన్ని వ్యవహారాలను చక్కబెడతారు. విహారయాత్రలు చేయాలన్న ఆలోచనలు ముడి పడతాయి. కుటుంబ సమేతంగా చేయ గలుగుతారు. మానసిక సంతోషాన్ని కలిగి ఉంటారు నాట్యం పట్ల ఆకర్షితులవుతారు. నేర్చుకోవాలని ప్రయత్నాలు కలిసి వస్తాయి. విదేశాలలో చదువు కోసం చేసే ప్రయత్నాలు ద్వితీయ ప్రయత్నంలో అనుకూలంగా మారతాయి. సహోదర సహోదరీ వర్గం మీతో కొన్ని సందర్భాలలో గొడవలకి వాగ్వివాదాలకి ప్రయత్నం చేసినప్పటికీ పెద్దవాళ్ల సలహాలు సూచనలతో మీరు అవి పరిష్కార దిశకు చేరుస్తారు. సాధ్యమైనంత వరకు కుటుంబ చీలికలు కుటుంబ పరువు మర్యాదలకు సంబంధించిన అంశాలలో దృఢమైన అభిప్రాయంతో మంచి నిర్ణయాలను తీసుకుంటారు. జీవిత భాగస్వామి సలహాలు సూచనలు మేరకు మీకు ఉన్నటువంటి కొన్ని చెడు అలవాట్లు ఆలోచనలకు దూరంగా ఉంటారు. ఆరోగ్య విషయాలలో తగు జాగ్రత్తలు అవసరం వెన్నునొప్పి లివరు కిడ్నీ ఇన్ఫెక్షన్లతో బాధపడే అవకాశం ఉంటుంది. తరచూ వాతావరణంలో మార్పులు కారణంగా తొందరగా అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉంటుంది. అప్రమత్తంగా ఉండండి ఒకళ్ళకి ఇద్దరు వైద్యులను సంప్రదించి మంచి వైద్యం పొందగలుగుతారు. కొంతమంది మీకు ఇచ్చే సలహాల కారణంగా మీరు కొన్ని విషయాలలో తప్పుగా ఆలోచించి తప్పు నిర్ణయాలు తీసుకున్నామని ఆలస్యంగా గ్రహిస్తారు. ప్రస్తుతానికి చేయగలిగింది ఏమీ లేక నిరాశ చెందుతారు.




నగల బుకింగ్ పథకం

ఖర్చు లేకుండా,

పాత నగల అదే బరువుకు కొత్త నగ!

100% తరుగు లేదు

5 to 11 month scheme

లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16

హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2026-2027 లో మకరరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 02 | వ్యయం - 08 | రాజ - 01 | అవ - 02 |

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు, ధనిష్ఠ 1,2 పాదముల యందు పుట్టినవారు
"భో, జా, జీ, ఖూ, ఖే, ఖా, గా, గీ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మకరరాశికి చెందినవారు

## 2026-2027 సంవత్సర ఫలితములు

**మకర రాశిలో జన్మించిన వారికి ఈ సంవత్సరం లగ్నం, ద్వితీయంలో రాహువు, తృతీయంలో శనీశ్వరుడు, షష్టమం, సప్తమం, అష్టమంలో గురువు,అష్టమం, సప్తమంలో కేతువు, గ్రహ సంచారం గలదు. శని గ్రహ స్థానాన్ని, గురుగ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని తగిన శాంతి క్రతువులు జరిపించండి. సత్ఫలితాలు పొందుతారు. ఈ రాశిలో జన్మించిన వారు లక్ష్మీ నారాయణ పాశుపత హోమం జరిపించండి. చేతికి కుబేర కంకణం ధరించండి.** అధునాతన సాంకేతిక పరికరాల పట్ల ఆకర్షితులవుతారు. కొన్ని కొత్త అంశాలను నేర్చుకోవాలన్న ప్రయత్నాలు కలిసి వస్తాయి. గృహ నిర్మాణ కార్యక్రమాలు అనుకున్న విధంగా నెరవేరుతాయి. శుభకార్యాలు వివాహము శంకుస్థాపన గృహప్రవేశము ఇతర శుభకార్యాలను ఘనంగా నిర్వహించగలుగుతారు. మంచి పేరుని పొందుతారు. ఎంత కాలం నుండి ఒక ముఖ్యమైన విషయం గురించి ఇంట్లో వాళ్ళతో చర్చించాలన్న విధంగా మీ ఆలోచనలు ఉంటాయి. కానీ కొన్ని విషయాలను దృష్టిలో ఉంచుకొని భయపడి ఆగిపోవడమే ఏర్పడుతుంది. కళ సాంస్కృతిక రంగాల్లో ఉన్నవారికి కాలం అనుకూలంగా ఉంటుంది. సంగీతము సాహిత్యము నాట్యము ఇన్‌స్ట్రుమెంట్స్ నేర్చుకోవడము వాడికి సంబంధించిన కచేరీలు అద్భుతమైన ఫలితాలను అందిస్తాయి. విందు వినోదాల పట్ల ఆకర్షితులవుతారు. అయిన వాళ్ళతో మనసు విప్పి సంతోషాన్ని పంచుకోవాలి. అన్న ఆలోచనలు కలిగి ఉంటారు. వాహనానికి సంబంధించి లేదా ఇంటికి సంబంధించిన రుణాలను తీర్చి వేయాలన్న ఆలోచనలు బాధిస్తాయి. రుణాలకు సంబంధించిన విషయాలలో అనుకున్నది ఒకటి జరిగినది మరొకటి అన్న విధంగా లెక్కలు తారు మారయ్యాయోగాని అవి తీర్చలేని భారంగా మారటం జరుగుతుంది. నూతన వస్త్రాలు విలువైన ఆభరణాలను కొనుగోలు చేస్తారు. కొన్ని కొత్త పరిచయాల ద్వారా మానసిక సంతోషాన్ని ధైర్యాన్ని కలిగి ఉంటారు. దూరపు దృష్టితో ఆలోచించి ఏర్పడిన స్నేహాల గురించి జాగ్రత్తలు తీసుకుంటారు. సుదీర్ఘకాలం కొనసాగే స్నేహాలకి బంధుత్వాలకే ప్రాధాన్యతను ఇస్తారు. ఇది మీలో వచ్చే కొత్త మార్పుగా కనపడుతుంది కొంతమంది పట్ల మీకున్న గౌరవం భయము తారస్థాయికి చేరుకుంటుంది. ప్రభుత్వపరమైన అధికారులు వాళ్లతో పరిచయాలు మీకు ఎంతగానో ఉపకరిస్తాయి. రికమండేషన్ల ద్వారా, సిఫార్సుల ద్వారా ప్రయోజనాలను పొందగలుగుతారు లీజులు లైసెన్సులు టెండర్లకు సంబంధించిన అంశాలు అనుకూలిస్తాయి. ఒకానొక చోట వ్యాపార అభివృద్ధి కోసం స్థలాన్ని లీజుకు తీసుకోవాలన్న ఆలోచనలు కలిగి ఉంటారు. అవి ద్వితీయ ప్రయత్నంలో నెరవేరుతాయి. కొంతమంది పట్ల మీకున్న అభిమానము వాళ్లు అందుకు అర్హులు కారని ఆలస్యంగా తెలుసుకుంటారు. ఆహార నియమాల పట్ల జాగ్రత్తల అవసరం ఆకాల నిద్ర ఆహారం వలన ఆరోగ్యం పాడైపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈవిష్ణి లంగ్స్ లివర్ వీటికి సంబంధించిన అనారోగ్యాలతో బాధపడే అవకాశం ఉంటుంది. వాతావరణంలో వచ్చే మార్పులు కారణంగా తొందరగా అనారోగ్యాల బారిన పడతారు. ఆలస్యంగా రికవరీ అవుతారు. దీనివలన ఎక్కువగా నష్టపోతారు. పెంపుడు జంతువులను పెంచుకోవాలని ఆలోచనలు కలిగి ఉంటారు. సంవత్సర ద్వితీయార్థంలో సంతానం అదృష్టం కొన్నిటిని తెచ్చుకోవడం పెంచడం అనేది జరుగుతుంది. కొంతమందితో ఉన్న కలహాలు గొడవలు పరిష్కరించుకోవాలన్న ఆలోచనలు ఇరు వర్గాలకు రాకపోవచ్చు. మధ్యవర్తుల ప్రమేయంతో అయిష్టంగానే కొన్నింటికి మీరు మొక్కుబడిగా ఒప్పుకుంటారు పని జరిగిన జరగకపోయినా మనకు వచ్చే నష్టం గానీ ప్రయోజనం కానీ ఏమీ లేదన్న విధంగా మీ ధోరణి ఉంటుంది. కొన్ని సందర్భాలలో మీ వాళ్ళు మీకు మంచి సలహాలు ఇవ్వడానికి కూడా ఒకటికి పది సార్లు ఆలోచించడం భయపడడం ఎందుకులే అని వెనుతిరిగే పరిస్థితులు కూడా ఏర్పడవచ్చు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగస్తులకు బ్యాంకు ఉద్యోగస్తులకు మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. ఎన్నో ఆర్డర్లను అవకాశాలను సొంతం చేసుకోగలుగుతారు. పై అధికారుల నుండి మాత్రం వేధింపులు ఒత్తిడి తప్పకపోవచ్చు. కొన్ని సందర్భాలలో మనకు ఉన్నటువంటి అనారోగ్య అలవాట్లు వ్యసనాలు అన్నిటికన్నా పెద్ద తలనొప్పిగా మారి పెను సమస్యకి దారితీస్తాయి. మీ ఆధ్వర్యంలో దైవాధ్యాత్మిక సంబంధమైన కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహించగలుగుతారు. పలువురి ప్రశంసలను పొందగలుగుతారు పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉంటుంది. వ్యాపారం కొనసాగించడానికి మనకు ఉన్న చికాకులు అడ్డంకులు నెమ్మదిగా ఒక్కొక్కటి తొలగిపోవడం ఎంతో ఆనందానికి కారణం అవుతుంది.




మీరే నా దేవుడు

వినియోగదారులైన మీ రూపంలో
నేను దేవున్ని చూస్తున్నా!

లలితా జ్యూవెల్లరి మార్ట్ లిమిటెడ్

విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16

హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2026-2027 లో కుంభరాశి ఫలితములు

| ఆదాయం - 02 | వ్యయం - 08 | రాజ - 04 | అవ - 02 |
| --- | --- | --- | --- |

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు (భో, జా, జి) శ్రవణం 1,2,3,4 పాదములు (జూ, జె, జో, ఖ) ధనిష్ఠ 1,2 పాదములు (గా, గి) అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు కుంభరాశికి చెందినవారు.

## 2026-2027 సంవత్సర ఫలితములు

**కుంభరాశి వారికి ఈ సంవత్సరం లగ్నం, వ్యయంలో రాహువు, ద్వితీయంలో శనీశ్వరుడు, పంచమం, షష్ఠమం, సప్తమంలో గురువు, సప్తమం, షష్టమంలో కేతువు, గ్రహ సంచారం గలదు. శని గ్రహ స్థానాన్ని, గురుగ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని తగిన శాంతి క్రతువులు జరిపించండి. సత్ఫలితాలు పొందుతారు. ఈ రాశిలో జన్మించిన వారు అఘోర పాశుపత హెూమం జరిపించండి. మెడలో కాలభైరవ రూపు ధరించండి.** చేపట్టిన కార్యక్రమాలలో నూతన ఉత్సాహాన్ని కలిగి ఉంటారు. ఎంతగానో శ్రమించి ఆలోచనలు జరిపి వాటిని కార్యరూపంలోకి ప్రవేశపెట్టాలని దృఢమైన సంకల్పాన్ని కలిగి ఉంటారు. కొన్ని ప్రయత్నాలలో ఆటంకాలు అపశృతులు చోటు చేసుకున్నప్పటికీ వీటన్నిటిని చూసి భయపడకుండా చేయాలనుకున్న పనిని చేద్దామనుకున్న విధంగానే చేసే విధంగానే మీ ఆలోచనలు ధైర్యం కలిగి ఉంటారు. ప్రజా సంబంధ బాంధవ్యాలతో కూడుకున్నటువంటి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. మంచి ఆదాయాన్ని పొందగలుగుతారు సంవత్సర ద్వితీయార్ధంలో అభివృద్ధిని సాధించగలుగుతారు. గురువుల ద్వారా వారి మాటల ద్వారా ఎంతగానో ప్రభావితమై మంచి బాటలో నడవాలి. అన్ని ఆలోచనలే ఎక్కువగా ఏర్పడతాయి. దూరపు దృష్టితో ఆలోచించుకొని కొన్ని కఠినమైనటువంటి నిర్ణయాలను ఇప్పటికిప్పుడు వెంటనే అమలుపరచాలన్న విధంగా మీ ప్రయత్నాలు నడవడిక మారే అవకాశం ఉంటుంది. కళా సాంస్కృతిక రంగాల్లో ఉన్నవారికి మంచి అవకాశాలు లభిస్తాయి. ప్రజాదరణ పొందే పాత్రలను పొందగలుగుతారు. పారితోషికం మీరు ఊహించిన స్థాయిలో మాత్రం ఉండకపోవచ్చు మోడలింగ్‌లో ఉన్నవారికి కలిసొస్తుంది. కళా సాంస్కృతిక రంగాల్లో ఉన్న వారికి కాలం అనుకూలంగా ఉంటుంది. సంగీతం నాట్యం వేదికల మీద ప్రసంగాలు చెప్పే వారికి సంబంధిత వ్యవహారదారులకు కాలం అనుకూలంగా ఉంటుంది. రాజకీయాల్లో ఉన్నవారికి కాలం అనుకూలంగా ఉంటుంది. ప్రజా సంబంధ బాంధవ్యాలు మరింతగా మెరుగుపడతాయి. ప్రజలు ఆకర్షించే విధంగా మీ ప్రయత్నాలు, ప్రణాళికలు ఉంటాయి. అనుకూలమైన వాతావరణం సన్నిహిత బృందం నుంచి సహచర బృందం నుంచి కూడా అందుకోగలుగుతారు. పారిశ్రామికవేత్తలకు కలిసొస్తుంది. పెట్టిన పెట్టుబడులు తిరిగి దక్కించుకోగలుగుతారు. దైవాధ్యాత్మిక సంబంధమైన అంశాల పట్ల ఆకర్షణ కలిగి ఉంటారు. వినూత్నమైనటువంటి ఆలోచనలతో కొన్ని కార్యక్రమాలను ప్రారంభించి మంచి ఘనతను సంపాదిస్తారు. పెంపుడు జంతువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని కొన్ని జంతువులను సాకాలి వాటికి పోషణ అందజేయాలన్న అభీష్టం కలిగి ఉంటారు. సంవత్సర ద్విత్యార్థంలో నెరవేర్చుకోగలుగుతారు. ప్రేమించి వివాహం చేసుకోవాలని ఆలోచనలు ముందుకి వెనక్కి సాగుతూ ఉంటాయి. కొన్ని సందర్భాలలో కొంతమంది అంగీకారము మరి కొంతమంది ఒప్పుకోకపోవడము కొంతకాలానికి వాళ్లు తిరిగి ఒప్పుకోవడం మరికొందరు ఒప్పుకోకపోవడము ఈ రకమైనటువంటి తలనొప్పితో సతమతమయ్యే అవకాశం ఉంది. దూర ప్రయాణాలు తాత్కాలిక ప్రయాణాలు తరచూ చేయవలసి వస్తుంది. మంచి ఫలితాలని మూడు వంతులు పొంద గలుగుతారు. నర్సరీలు, చెట్ల పెంపకము నడిపే వారికి అనుకూలంగా ఉంటుంది. వ్యవసాయ సంబంధమైనటువంటి అంశాల రీత్యా అనుకూలంగా ఉంటుంది. చేపట్టిన పనులు కలిసి వస్తాయి. వాతావరణంలో వచ్చే మార్పులు కారణంగా కొన్ని సందర్భాలలో నష్టపోయినప్పటికీ పరోక్షంగా ప్రభుత్వ సహాయం లభిస్తుంది. పెద్దలు అండదండలు లభిస్తాయి. వ్యాపారస్తులకు కూడా ఈ సంవత్సరం బాగుంటుంది. పెట్టిన పెట్టుబడులను అందుకో గలుగుతారు. కొత్తగా ఇందులో పరికరాలను తీసుకొని వ్యాపారాన్ని విస్తరణ చేసుకోవాలన్న ప్రయత్నాలు కూడా నెరవేరుతాయి. విలువైన పరికరాలను వస్తువులను కొనుగోలు చేస్తారు. కొన్ని మీ స్నేహితులకు సన్నిహితులకు బహుమతిగా అందిస్తారు. అందంగా ఉండాలి. ఆకర్షణీయంగా ఉండాలి. ఆరోగ్యంగా ఉండాలి. అన్న ఉద్దేశంతో ఎక్సర్సైజులు చేయటము సౌందర్య సాధనాల పట్ల మాకు కనబరుస్తారు. కొన్ని జీవితంలో భాగంగా భావిస్తారు. ఫోటోగ్రఫీ ఫీల్డ్‌లో ఉన్నవారికి మంచి ఆదాయము మంచి పేరు పొందగలుగుతారు. వృత్తి నిమిత్తం ఆలోచనలు చేసి కొత్త పరికరాలను సమకూర్చుకోగలుగుతారు. ఇది చాలామందికి సాధారణంగానే అనిపించిన మీకు మాత్రం ఒక మైలురాయి దాటిన విధంగా సంతోషాన్ని మనోధైర్యాన్ని కలిగి ఉంటారు. వివాహ ప్రయత్నాలు పునర్వివాహ ప్రయత్నాలు కలిసి వస్తాయి.


Magic
OLD GOLD
Exchange
Lalithaa
నగల బుకింగ్ పథకం
ఖర్చు లేకుండా,
పాత నగల అదే బరువుకు కొత్త నగ!
100% తరుగు లేదు
5 to 11 month scheme
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16
హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2026-2027 లో మీనరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 14 | వ్యయం - 11 | రాజ - 07 | అవ - 02 |

పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు, రేవతి, 1,2,3,4 పాదముల యందు పుట్టిన వారు "ది,దు,శ్యం,ఝా,దా,దే,దో,చా,చి" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మీనరాశికి చెందినవారు.

## 2026-2027 సంవత్సర ఫలితములు

మీనరాశి వారికి **ఈ సంవత్సరం లగ్నంలో శనీశ్వరుడు, చతుర్థం, పంచమం, షష్టమంలో గురువు, షష్టమం పంచమంలో కేతువు,వ్యయం, లాభంలో రాహువు, గ్రహ సంచారం గలదు. శని గ్రహ స్థానాన్ని, గురుగ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని తగిన శాంతి క్రతువులు జరిపించండి. సత్ఫలితాలు పొందుతారు. ఈ రాశిలో జన్మించిన వారు మన్యు పాశుపత హెూమం జరిపించండి. కాలభైరవ రూపు ధరించండి.** ఈ రాశి వారికి వృత్తి రీత్యా అనుకూలమైన మార్పులు ఏర్పడతాయి. కొన్ని కొత్త కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు. తరచూ బయట వాళ్ల సహాయము పొందుతారు. వృత్తిరీత్యా కార్యాలయంలో మంచి మార్పులు ఏర్పడతాయి. మీరంటే పడని వారు మీ ఎదుగుదల చూసి ఏడ్చేవారు ఎంతమంది అయితే ఉంటారు మీరు బాగా ఉండాలి, ఎదగాలని, సంతోషంగా ఉండాలని కోరుకునే వారి సంఖ్య కూడా సమానంగా ఉంటుంది. ఈ సంవత్సరం ఎక్కువగా నరదిష్టి బారిన పడే అవకాశం ఉంటుంది. తగు జాగ్రత్తలు పరిహారాలు ఎప్పటికప్పుడు పాటిస్తూ ఉండండి. కొత్త పనుల నిమిత్తం సాహసోపేతం అయినటువంటి నిర్ణయాలను తీసుకో గలుగుతారు. దైవ భక్తి మరింతగా పెరుగుతుంది. గుళ్ళు గోపురాలు చూడాలన్న ఆలోచనలు తాపత్రయము మరింతగా పెరుగుతుంది. కొన్ని సందర్భాలలో ఆశ్రమాలకు వెళ్లి కొంతకాలం ఉండి గురువుల ఆశీస్సులు పొందాలి దైవ బలం పెంచుకోవాలి అన్న ఆలోచనలు కలిగి ఉంటారు. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. ధనం ఈ విధంగా ఎక్కువగా ఖర్చు అవుతుంది. నిత్య పూజలు, దైవ సంబంధమైన కార్యక్రమాలు, మంత్ర అనుష్టానం, వ్యక్తిగత అభివృద్ధికి ఎంతగానో కారణమవుతాయి. కొంతమంది సలహాలు సూచనలు మేరకు మీ జీవితంలో మంచి మార్పులు ఏర్పడతాయి. ఈ వ్యక్తులను గురువుగా భావించి వారి పట్ల ఎంతో భక్తిశ్రద్ధలతో వ్యవహరిస్తారు. స్నేహితులకు అండగా ఉంటారు వారికి కొంతకాలం ఆశ్రయమిస్తారు వారి బాగు కోసం మీరు శ్రమించి పోగు చేసుకున్న ధనాన్ని వాళ్ళకి ఇవ్వటం వాళ్ళ అభివృద్ధి కోసం ఉపయోగించడము జరుగుతుంది. తలచిన వెంటనే కొన్ని పనులు కార్యక్రమాలను మొదలు పెట్టాలని ఆరంభ సూరత్వం ఎంతగానో కలిగి ఉంటారు పనులు మధ్య స్థాయికి చేరుకోగానే పలువురు విమర్శించడం కించపరచడం అన్యాయంగా మాట్లాడటం జరుగుతుంది. దీనివల్ల చేపట్టిన పనులు అర్ధాంతరంగా మధ్యలో ఆపివేయాలని ఆదేశిస్తారు. ఈ కారణంగా మీరు ఎక్కువగా నష్టపోయే అవకాశం ఉంటుంది. ప్రశంసలకు విమర్శలకు లొంగిపోయి ప్రవర్తించవద్దు. మానసికంగా శారీరికంగా దృఢంగా ఉండగలిగితేనే ఈ సంవత్సరం ద్వితీయార్థంలో వచ్చే మార్పులు మంచి ఫలితాలను పొందగలుగుతారు. సద్వినియోగం చేసుకోగలుగుతారు.. కుటుంబపరమైన టువంటి ఆలోచనలు ఆవేదన మరింతగా పెరుగుతాయి. ప్రత్యేకంగా తల్లిదండ్రులకు సంబంధించిన అంశాలలో ఎంతగానో చిన్న పుచ్చుకుంటారు. ఎంత ప్రయత్నించినప్పటికీ వారు మీ పట్ల కనికరం చూపించడం లేదని ఎంతో వేదనకు గురవుతారు. మంచి అవకాశాలు మంచి ఫలితాలు చేయి జారిపోతున్నట్లు ఎంతగానో కృంగిపోతారు. ఇంట్లో వారిని కాదని చేసేది ఏమీ లేక నష్టాన్ని మౌనంగా భరిస్తారు. అయిన వాళ్ళతో రాజకీయం చేయలేక ఓటమిని అంగీకరిస్తారు. వ్యాపారంలో అనేక రకాల మార్పులు, సమస్యలు, సవరణలు, ఎప్పటికప్పుడు ఏర్పడుతూనే ఉంటాయి. ఊహించని ఎన్నో అంశాలను అవరోధాలను చాలా కష్టం మీద దాటుకు వస్తారు. వ్యాపారం నిలకడగా ఉండి మంచి ఆదాయం పొందాలని కోరుకుంటారు. కోర్ట్ తీర్పులు మీకు అనుకూలంగా మారతాయి. ఎంతగానో శ్రమించి మధ్యవర్తుల ద్వారా చేసిన ప్రయత్నాలు మీకు అనుకూలిస్తాయి. మీ తాపత్రయము కోరిక నెరవేరుతుంది. ప్రత్యేకంగా భూ సంబంధమైన వ్యవహారాలలో ఏర్పడిన కలహాలు కోర్టుని ఆశ్రయించిన తీరు విధానం, పెద్దల్ని సంప్రదించి మీరు తీసుకునే నిర్ణయాల వలన మంచి జరుగుతుంది. వ్యాపారాలలో పెట్టుబడుల విషయాలలో ఎంతగానో ఆచితూచి నిర్ణయం తీసుకుంటారు కొంతమంది సహాయాన్ని మీరు ఆశిస్తారు వారి అండదండలు మీకు లభిస్తాయి. వ్యాపారాన్ని నిలబెట్టుకోవడానికి మీ ఆలోచనలు మీ శక్తిని ధారపోస్తారు శక్తివంచనాలు లేకుండా ఎవరు వచ్చినా రాకపోయినా అన్ని మీరే అయి, ఎన్నో పనులు చేసి వ్యాపారాన్ని వచ్చే అవకాశాలని చేయిజారనివ్వకుండా శ్రమిస్తారు. సంవత్సరం ద్వితీయార్థం ఆదాయ రీత్యా అనుకూలమైన మార్పులు ఏర్పడతాయి ఇది మీ మనో ధైర్యానికి కారణమవుతుంది.


Lalithaa
11 నెలల నగలు పథకం
FREE & FLEXI
బంగారం ధర పెరిగినా, తగ్గినా మీకే లాభం
100% తరుగు లేదు
అన్ని బంగారు నగలకు వర్తిస్తుంది
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16
హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్

# జననకాల నక్షత్రముల సూక్ష్మ ఫలములు

1. అశ్విని: అనుకూలవంతుడు, శౌర్యవంతుడు, అందగాడు, సమర్థుడు, గొప్ప శరీరం కలవాడై ఉంటాడు.
2. భరణి: విద్యావంతుడు, ఆరోగ్యవంతుడు, మనస్థైర్యం గలవాడు విషయ గ్రహణం గలవాడు, యదార్థంగా భాషించువాడు, కచ్చితమైన నిర్ణయాలు తీసుకునేవారై ఉంటారు.
3. కృత్తిక: న్యాయశాస్త్రం తెలిసినవాడు, భోజన ప్రియుడు, అధికారం చెలాయించేవాడు, ఆత్మాభిమానం కలవాడై ఉంటాడు.
4. రోహిణి: మంచి రూపం, స్థిరమైన ఆలోచనలు గలవాడు, అభిమానవంతుడు, సుఖ జీవనం గడుపువాడు, మంచి ప్రవర్తన, తేజోవంతుడై ఉంటాడు. స్త్రీ జన్మించిన సంతానవంతురాలు, సౌందర్యవంతురాలు, కీర్తి ప్రతిష్ఠలు కలిగి పూర్ణాయువుతో ఉంటుంది.
5. మృగశిర: ధనార్జనలో పై చేయి గలవాడు, శత్రువులను జయించువాడు, చురుకైన ప్రవర్తన గలవాడు, కోపం గలవాడు; స్త్రీ అయితే రూపవతి, సంతోషం, మంచి మర్యాదా కలిగి, ధర్మపు నడక, పుత్ర సంతానం కలిగి ఉంటుంది.
6. ఆరుద్ర: శూరవంతుడు, సాహస కార్యాలు చేసేవాడు, క్రయ-విక్రయాలలో ఆరితేరినవాడు, కృతఘ్నుడు, క్రౌర్య స్వభావం గలవాడు, చీకూ చింతా లేనివాడిగా ఉంటారు. స్త్రీ జన్మిస్తే సతతం కలహించుకొంటూ దుష్కార్యం చేసే స్వభావం కలిగి ఉంటుంది.
7. పునర్వసు: రూపలావణ్య యుక్తుడు, ఆలోచించి కార్యాలు సాధించువాడు, ఉన్నదాంతో తృప్తి పడేవాడు; స్త్రీ పుట్టిన శాంతి స్వభావం గలదై తమవారితో ప్రేమతో మెలగుతుంది. సహనం కలిగి ధార్మిక కార్యాలు చేసేవారుగా ఉంటారు.
8. పుష్యమి: కామోద్రేకాలు గలవాడు, స్థిర బుద్ధి గలవాడు, శుభ్రంగా ఉండేవాడు, మంచి చదువు గలవాడు; స్త్రీ పుట్టిన రూపవతియై ధార్మిక ప్రవర్తనలో దేవ బ్రాహ్మణులను తృప్తి పరుస్తుంది.
9. ఆశ్లేష: సుఖ సౌఖ్యాలు అనుభవించేవాడు, క్రూర స్వభావం గలవాడు, వ్యసనాలు గలవాడు; స్త్రీ జన్మించిన అధికంగా మాట్లాడటం, క్రూర స్వభావం కలిగి, కలహాలందు ఆసక్తి కలిగి ఉంటుంది.
10. మఖ: నలుగురిలో క్రూరుడనిపించుకుంటాడు. అధిక కోపం, వాదనలో దక్షుడు అనిపించుకుంటాడు. స్త్రీ పుట్టిన గౌరవ ప్రతిష్టలు, దేవతా గురుభక్తి కలిగి ఉంటుంది.
11. పూర్వఫల్గుణి: ధనికుడు, ధార్మిక స్వభావి, నృత్య శాస్త్రాభిమానం కలిగి వుంటాడు; స్త్రీ జన్మించిన నలుగురిలో మంచి పేరు సంపాదించుకుంటుంది. సంతానం, ధనవంతురాలు, శత్రువులను జయించే ధైర్యం కలిగి ఉంటుంది.
12. ఉత్తర ఫల్గుణి: శత్రవులను జయించేవాడు, సుఖసౌఖ్యాలు అనుభవించేవాడు, ధనవంతుడై వుంటారు. స్త్రీ జన్మించిన ప్రేమ కలిగి, యదార్థంగా మాట్లాడటం, ఇంటి పనులలో నేర్పరియై ఉంటుంది.
13. హస్తా: విద్యావంతుడు, ధనవంతుడు, పరులకు మేలు చేసేవాడు, సౌఖ్యవంతుడు, ధైర్యసాహసాలు గలవాడు; స్త్రీ పుట్టిన గుణవంతురాలు, సౌందర్యవతి, గౌరవ ప్రతిష్టలు కలిగి ఉంటుంది.
14. చిత్తా: వస్త్రధారణలో అభిలాష గలవాడు, ప్రయాణాల్లో ఎక్కువ సమయం గడిపేవాడు, ధనవంతుడు, భోగభాగ్యాలు అనుభవించేవాడు; స్త్రీ జన్మించిన రూపవతి, ఆభరణాలు ధరించటం, సౌఖ్యాలు అనుభవించేవారై ఉంటారు.
15. స్వాతి: ధర్మ ప్రవర్తన గలవాడు, వ్యవహారాల్లో పై చేయి, విద్యావంతుడు, మంచి నడత గలవారై ఉంటారు.
16. విశాఖ: సూక్ష్మంగా విచారించేవాడు, ఓర్వలేనితనం గలవాడు, ఇంద్రియ నిగ్రహం గలవాడు, దయాదాక్షిణ్యం గలవాడు; స్త్రీ జన్మించిన మనోహర శరీరం, బంధువుల పట్ల ప్రేమ కలిగి, తీర్థ యాత్రల పట్ల అభిలాష కలిగి ఉంటుంది.
17. అనూరాధ: శూరత్వం, విదేశాల్లో ఉండేవాడు, రాజకీయ కార్యాలంటే ఆసక్తి, రూపవంతుడు; స్త్రీలు పుట్టిన ఉపకారం చేయటం, తగిన స్నేహితులు కలిగి, సౌందర్యవంతులుగా ఉంటారు.
18. జ్యేష్ఠ: పురుషుడు పుట్టిన ధనవంతుడు, శ్రమకోర్చువాడు, అసత్యమందు జంకేవాడు; స్త్రీలు జన్మించిన అధిక ప్రేమ, అధిక కోపం గలవారై ఉంటారు.
19. మూల: ధనవంతుడు, ఆత్మాభిమానం గలవాడు, సౌఖ్యవంతుడు, ధర్మ శాస్త్ర ప్రవర్తన గలవాడు, బంధువులను ఆదరించువాడు, స్త్రీలు పుట్టిన విద్యాధనం కలిగి, స్వల్ప సౌఖ్యాలు గలవారై ఉంటారు.
20. పూర్వాషాఢ: వినయ విధేయతలు గలవారు, ప్రసన్న వదనం, త్యాగ గుణం గలవారుగా ఉంటారు. స్త్రీలు జన్మించిన ఆదరాభిమానం కలిగి, విశాలమైన నేత్రాలు కలిగి వుంటారు.
21. ఉత్తరాషాఢ: ధార్మికుడు, విశ్వాస యోగ్యుడు, సంతానం గలవాడు, సౌందర్యవంతుడు, మంచి భార్య గలవాడై ఉంటాడు. స్త్రీలు జన్మించిన అనురాగపూరిత మనస్సు, భోగభాగ్యాలు అనుభవించేవారై ఉంటారు.
22. శ్రవణం: పాండిత్యం గలవాడు, ఉదార స్వభావం గలవాడు, వాదనలో సమర్థుడు, విజయం పొందేవాడు; నస్త్రీలు జన్మించిన ధర్మ ప్రవర్తన కలిగి వుంటారు. దానధర్మాలు చేస్తారు.
23. ధనిష్ఠ: దురలవాట్లు, క్రూర స్వభావం కలిగి వుంటాడు. స్త్రీలు జన్మించిన ఇతిహాసమందు ఆసక్తి, తోటి స్త్రీలను ఆదరించటం, ధర్మ ప్రవర్తన కలిగి ఉంటుంది.
24. శతభిషం: కపటం లేనివాడు, దుష్టుడు, భార్య పట్ల అధిక ప్రేమ గలవాడు; స్త్రీలు జన్మించిన దేవతా, గురుభక్తి, ఇంటి పనులలో నేర్పరులై ఉంటారు.
25. పూర్వాభాద్ర: దురలవాట్లు, పర స్త్రీల పట్ల ఆసక్తి గలవారిగా ఉంటారు. స్త్రీలు జన్మించిన ధనవంతురాలు, దైవభక్తి కలిగి, సత్సంతానం, వినయ విధేయత ప్రవర్తన గలవారిగా ఉంటారు.
26. ఉత్తరాభాద్ర: స్త్రీ సంతానం గలవాడు, ధార్మిక కార్యాలు చేసేవాడు, శత్రువులను జయించేవాడై ఉంటాడు. స్త్రీలు పుట్టిన గౌరవ ప్రతిష్టలు, ఓర్పు కలిగి వుంటారు.
27. రేవతి: ధనవంతుడు, సౌందర్యవంతుడు, నలుగురిలో పేరు సంపాదించుకుంటాడు; స్త్రీలు జన్మించిన శారీరక పుష్టి కలిగి, ఆచారవంతురాలై ఉంటారు.